ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| ఆదివారం, జనవరి 11, 2026 | సంపుటి - 22 | సంచిక 110 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

### రివాల్వర్‌తో కాల్చిన దుండగులు



**న్యూఢిల్లీ, నినాదం:**

ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు కాల్చి చంపారు.

2



## దేవాలయంలో నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

### అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

## జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

- జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం
- జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తాం



- **అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం వాస్తవం కాదు**
- **గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ల మంజూరు**
- ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి
- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం
- 14 జర్నలిస్టు సంఘాలతో నిర్వహించిన సమావేశంలో..
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ప్రెస్ క్లబ్ జర్నల్‌ను ఆవిష్కరించిన మంత్రి

జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు.

**హైదరాబాద్, జనవరి 10 (నినాదం):**

జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.

## భారత్‌లోకి అక్రమ ప్రవేశానికి యత్నం

### సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్



**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్లు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## సాంకేతిక విప్లవంలో.. విద్యార్థులు సంసిద్ధులై ఏఐలో ప్రపంచస్థాయి గుర్తింపు తేవాలి

- తెలంగాణ స్టార్టప్‌లో బిట్స్ పిలాని విద్యార్థులు భాగస్వామ్యమవ్వాలి
- దేశాభివృద్ధికి టెక్నాలజీని జోడిస్తే విజయాలు సొంతమవుతాయి
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**జవహర్ నగర్, జనవరి 10 (నినాదం):**



వివరాలు 12

సాంకేతిక విప్లవంలో దేశ ప్రజలు జీవనం సాగిస్తున్నారని విద్యార్థులు నూతన టెక్నాలజీని సృష్టించి పరిపాలన సౌలభ్యం సులువయ్యేలా తయారు చేయాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు బిట్స్ విద్యార్థులు తెలంగాణకు తేవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ లోని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్లో బీజీఎమ్ 2026 సమ్మేళనం చైర్ పర్సన్ సాకూర్ ఆధ్వర్యంలో శనివారం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థుల కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.

## రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం

- నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు



**అమరావతి, నినాదం:**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడిరచారు.

6



## యువతను సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు దోహదం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కోరుట్ల, జనవరి 10 (నినాదం):**

సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు యువత దృష్టిని క్రీడలవైపు మరలిస్తే శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రికెట్ టోర్నీని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం.సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ లతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు.

2

## చంద్రబాబు అపరభగీరథుడు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అనంతపురం, నినాదం:**

సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

6

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి




- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

2

## మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

- అభివృద్ధి.. సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు
- పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పాలేరు, నినాదం:**

"రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న

▸▸తరువాయి 2లో..

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

2



## గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు

### మరోమారు ట్రంప్ హెచ్చరిక




**వాషింగ్టన్, నినాదం:**

అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి.

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

- **నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది**
- **సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది**
- **గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే**
- **మీడియాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, నినాదం:**

నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

5 వివరాలు

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

- పూర్తిగా ఆగిపోయిన మంటలు
- స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి
- ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు
- బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న
- అధికారులకు అభినందనలు



డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు.

# జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు. తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని , దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రిగారు స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని



అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు.ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ జర్నల్‌ను ఆవిష్కరించిన మంత్రి

జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ రూపొందించిన ప్రెస్ క్లబ్ జర్నల్ ను మంత్రి సచివాలయంలో శనివారం ఆవిష్కరించారు. తెలుగు ఇంగ్లీష్ భాషల్లో ప్రతినెల ప్రెస్ క్లబ్ జర్నలను రూపొందించడం అభినందనీయమని పొంగులేటి సందర్భంగా ప్రశంసించారు. ఈ జర్నల్లో జర్నలిస్టులకు సంబంధించిన సమకాలిన అంశాలు పొందుపరచడం సంతోషకరమని పొంగులేటి గారు చెప్పారు. ప్రెస్ క్లబ్ నూతన పాలక మండలి ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను రూపొందించామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ విజయ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల మంత్రికి వివరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వివరించారు. జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ జర్నల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రెస్ క్ల బ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు శంకర్ శీగ, ఎన్ . ఉమాదేవి, రచన ముదుంబై, వనం నాగరాజు, అమిత్ బట్టు తదితరులు పాల్గొన్నారు

## మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి గారు శంకుసాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గారు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి గారు బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ.. తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని, ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు.

# రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

**హైదరాబాద్, నినాదం:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ



నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాల పైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

# సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

## హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్

హైదరాబాద్ :

ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడిరది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచి ఎక్కేలా `లాన్ చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో ప్లలెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్ ఎ`లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్ తో కిటకిటలాడుతున్నాయి.ఎవరైనా ఈ సిరప్ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది. అలాగే సిరప్ వినియోగ సమాచారాన్ని సమీప డ్రగ్ కంట్రోల్ అధికారికి ఇవ్వాలని సూచించింది. పిల్లలకు వాడే సిరప్ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇథిలీన్ `లగైకాల్ వల్ల కిడ్నీ సమస్యలు, న్యూరాలజికల్ డ్యామేజ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు.తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో దేశ వ్యాప్తంగా పిల్లల సిరప్‌లలో ఇలాంటి కలుషితాలు గుర్తిస్తుడడం వల్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# యువతను సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు దోహదం

కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ క్రికెటర్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడం లో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీ ని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాల ని క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. క్రీడలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోరుట్ల. జగిత్యాల క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇటీవల కోరుట్ల క్రీడాకారుల కోసం క్రీడామైదానం కొరకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి క్రీడా మైదానం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జువ్వాడి బ్రదర్స్ కు క్రీడల పట్ల చిత్తశుద్ధి ఇందుకు నిదర్శనం అన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం కొరకు పద ఎకరాల స్థలాన్ని చూపించి స్థలాన్ని మంజూరు చేయించి క్రీడా మైదానం ఏర్పాటు కోసం కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం నూతన పరిచయాలు ఏర్పడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి డిజిపి, పోలీసు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా జగిత్యాలను ఏర్పాటు చేసేందుకు గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం కోరుట్ల నియోజకవర్గ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కోరుట్ల పోలీసుల కృషి అభినందనలు ఏమన్నారు కోరుట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని క్రీడాకారుల కోసం క్రీడా మైదానం కావాలని కోరగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి క్రీడా మైదానం కొరకు స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడా మైదానం అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ తప్పకుండా నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు క్రికెట్ అంటే క్రేజ్ అధికంగా పెరిగిందని అందులో భాగంగానే ఐపీఎల్ మాదిరిగానే కోరుట్లలో కేపీఎల్ టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇటీవల ఐపీఎల్ కు సెలెక్ట్ అయిన అమన్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను కనబడుచుకోవాల న్నారు.నియోజక వర్గ అభివృద్ధి కోసం ఐదు కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు మంజూరు చేయించాలని మంత్రిని జువ్వాడి నర్సింగ రావు కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం చేస్తున్న పోలీసు అధికారులను అభినందించారు. జగిత్యాల జిల్లాలో ఐదు



మున్సిపాలిటీలు ఉన్నాయని కోరుట్ల నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీ లున్నాయని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కానుకగా ఇద్దామన్నారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ క్రీడలతో ఉత్సాహం శారీరకద్రత్వం పెరుగుతుందని స్నేహభావం పొందుతుందన్నారు. తాను క్రీడాకారుడిన్నే విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం పెంపొందుతుందని నూతన పరిచయాలు ఏర్పడతాయని తెలిపారు. యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల కేసులతో జీవితాలు అతలాకుతలం అవుతాయని కావున యువత మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ తో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,క్రీడా నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉద్ధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.

# ఆలయంలో నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

**అయోధ్య, నినాదం:**

అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ యువకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్`వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్`వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రికులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడిరచారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

# ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

**న్యూఢిల్లీ,జనవరి10(నినాదం):**

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన తెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర`రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడిరచారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంటులుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఇరాన్ సంక్షోభంతో ఎగుమతులపై ప్రభావం

## భారత్ నుంచి నిలిచిపోయిన బాస్మతి రవాణా

న్యూఢిల్లీ : ఇరాన్ లో నెలకొన్న సంక్షోభం భారత బియ్యం ఎగుమతులపై పడిరది. ప్రస్తుతం ఇరాన్ అంతర్యుద్ధంతో ఉడుకుతున్న సంగతి తెలిసిందే. ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్తితి మందగించింది. మరోవైపు అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. దీంతో విదేశీ ఆహారోత్పత్తుల దిగుమతులపై ఇస్తున్న సబ్సిడీని ఇరాన్ ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఇండియా నుంచి ఇరాన్ కు ప్రీమియం బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇరాన్ కు ఎగుమతి చేయాల్సిన బాస్మతి బియ్యం భారత గోడౌన్లలోనే నిలిచిపోయింది. దాదాపు రూ.2,000 కోట్ల విలువైన బియ్యం ఎగుమతులు నిలిచిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో ఇరాన్ నుంచి స్పష్టమైన హామీ ఇస్తేనే బియ్యం ఎగుమతులు సాధ్యమవుతాయి. ఇండియాలో పండే ప్రీమియం బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ కు ఎగుమతి అవుతుంది. పంజాబ్, హరియాణా రాష్ట్రాలు అత్యధికంగా బాస్మతి బియ్యం పండిస్తున్నాయి. ఇటీవలి కాలంలో డాలర్ తో పోలిస్తే ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ అత్యల్ప స్థాయికి పడిపోయింది. దీంతో అక్కడి ప్రభుత్వం ఆహార పదార్థాల దిగుమతులకు ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేసింది. ఇదే సమయంలో ఇండియా.. ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించింది. అయితే, ఇరాన్ మాత్రం ఇండియా నుంచి మెడిసిన్స్, టీ పౌడర్, బాస్మతి రైస్ వంటివి దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇండియా నుంచి అత్యధికంగా బాస్మతి రైస్ దిగుమతి చేసుకునే దేశం ఇండియానే.

సమస్యలుంటే చెప్పండి

# సత్వరమే పరిష్కరిస్తాం

**విద్యుత్ శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్**



**కోరుట్ల, జనవరి10 :** సమస్యలుంటే చెప్పండి సత్వరమే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. శనివారం పట్టణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ రోడ్, ఇందిరమ్మ కాలనీ, ముత్యాలవాడలో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన మెటపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అధ్యర్యంలో విద్యుత్ అధికారులు పర్యటించిన వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయా ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. గృహ జ్యోతి విద్యుత్ వినియోగ దారులకు 200 యూని ట్లలోపు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ఏడీఇ భూమే శ్వర్, ఏఇ శ్యామ్ తో పాటు విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## పూసుకుంట గ్రామంలో హలో శుభోదయం కార్యక్రమంలో : ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జనవరి 10(నినాదం):** మండల పరిధిలోని మారుమూల అటవీ గిరిజన ప్రాంతమైన పూసుకుంట కట్కూరు గ్రామాలలో కొండరెడ్డి గిరిజనులు నివసించే ప్రాంతాల్లో హలో శుభోదయం కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి ప్రతి అర్హుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు గ్రామాలలో జరుగు తున్న అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా కొండరెడ్డి గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక పథకాలను ప్రజలకు వివరించారు. గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని అందుకే పిల్లలను తప్పనిసరిగా చదివించాలని విద్యతోనే మంచి భవిష్యత్తు గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే గ్రామస్తులు చైతన్యవంతులుగా మారి ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# పండుగకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్**



**మహబూబాబాద్ జనవరి 10(నినాదం):** సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసు కుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువ గా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తు న్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు.**

- జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టు మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.
- విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.
- వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.
- బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.
- ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
- గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.
- ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.
- పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.
- విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.
- వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.
- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.
- టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.
- ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.
- సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.
- హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.
- దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.
- కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. - ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.
- నమ్మకమైన వాచ్‌మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.
- కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.
- అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.
- సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.
- దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.

# పండుగల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాం**
**ముందుగా పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి**
**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రా మాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేప థ్యంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి సెలవుల సమయంలో దొంగతనాలతో పాటు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పండుగల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాలకు తాళాలు సరిగా వేసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు.

# నోటీసులకు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ,జనవరి 10(నినాదం):** కోదాడ పట్టణంలోని పెద్ద చెరువు పరివాహక ప్రాంతాల్లోని 372 మందికి గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నోటీసు లు జారి చేయడంతో బాధిత కుటుంబాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోర్టు లో కేసులు వేసి మన కుటుంబాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నోటీస్ లకు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... నోటీసులు అందుకున్న బాధితుల తరపున కోర్టులో లో కౌంటర్ కేసు వేయడం జరుగుతుంది అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. మళ్లీ రాబోతున్న మున్సిపల్ ఎన్నికల కోసం మనల్ని మోసం చేయడానికి వస్తున్న వ్యక్తులను నమ్మ వద్దన్నారు. మిమ్మల్ని ఎవరు ఇబ్బందులకు గురిచేసిన మాకు కోదాడ ఎమ్మెల్యే ఉన్నారని చెప్పమంటూ వారికి భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కేలన్ ప్రసాద్, 25 వార్డు నాయకులు సయ్యద్ బాబా, పెండెం వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, కందరబోయిన వీరస్వామి, అంబటి కర్ర వెంకటేష్, అంబటికర్ర వెంకన్న, మూడు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయాన్ని దర్శించుకున్న

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**కీసర, నాగారం డివిజన్, జనవరి10 (నినాదం) :** కీసర సర్కిల్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బుద్ధి శీనన్న, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కీసరగుట్ట చైర్మన్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్



నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి


**జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటి**



**కొమురం భీం ఆసిఫాబాద్ జనవరి 10 (నినాదం):** రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని జిల్లా వ్యవ సాయ అధికారి బి వెంకట్ అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని నాగపెల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ అవసరమన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీకి అనుసంధానం చేసే అవకాశం ఉందన్నారు. పంటల భీమా, సబ్సిడీ పథకాలు, పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు తొందరగా రైతులకు అందించేందుకు ఇది అవసరమన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిది పథకం కు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం రైతుల ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు లింక్ ఉన్న మొబైల్ ఫోన్ తో సంబందించిన క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ చేసే అవకాశం మీసేవ కేంద్రాలకు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే ముత్యంపేట, తుమ్మిడిహెట్టి, సాండ్గాం క్లస్టర్స్ లో కూడా ఈ ఆన్లైన్ కార్యక్రమం నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో నాగేపల్లి గ్రామ సర్పంచ్ కావుడేబిక్కు, గ్రామస్తులు మండల వ్యవసాయ అధికారి ప్రేమలత, అలాగే వ్యవ సాయ విస్తరణ అధికారి చౌదరి అంజన్న, రాజేశ్వర్, ఘనశ్యామ్, కల్పనా పాల్గొన్నారు.

# శాస్త్రి మృతిపై తీరని సందేహాలు

**జనవరి 11... లాల్ బహదూర్ వర్ధంతి**



భారత దేశ మలి ప్రధాని, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, జై జవాన్ జై కిసాన్ నినాదంతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న లాల్ బహదూర్ శాస్త్రి మరణంపై సందేహాలు తీరనే లేదు. తాష్కెంట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు చెప్పబడినా, అది ప్రణాళికా బద్ధమైన హత్యగా చర్చకు తెర లేపింది. 1965 ఆగస్టులో, పాకిస్తాన్ తన సేనలను ప్రయోగించి జమ్మూ కాశ్మీరులోని కచ్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. తద్వారా జమ్ము కాశ్మీరులోని ప్రజలు ఉద్యమించి, భారతదేశం నుండి విడిపోతారని ఆశించింది. పాకిస్తాన్ ఆక్రమణ గురించి తెలుసుకున్న లాల్ బహదూర్ శాస్త్రి వెంటనే త్రివిధ దళాలకు నియంత్రణ రేఖను దాటి లాహోరును ఆక్రమించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. భారత సైన్యం విజయానికి చేరువలో ఉండగా శాస్త్రి పై అమెరికా తీవ్ర ఒత్తిళ్లు తెచ్చింది. 1965 యుద్ధం తీవ్రస్థాయికి చేరిన సమయంలో పాకిస్థాన్- అమెరికా, భారత్- అమెరికా మధ్య జరిగిన పలు దౌత్య కార్యక్రమాలు జరిగాయి. యుద్ధంలో పాక్ ఓటమి దశకు చేరిన సమయంలో నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోలను పాక్‌లో అమెరికా రాయబారి వాల్టర్ ప్యాట్రిక్ మెక్‌కోటే కలిసి యుద్ధ విరమణకోసం చర్చలు జరిపారు. ఈ దశలో ఐక్యరాజ్య సమితి పాక్‌తో విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. ఈ దశలో ఒప్పందానికి అంగీకరించే విధంగా శాస్త్రిపై తాష్కెంట్‌లో తీవ్ర ఒత్తిళ్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి. 1965 లో పాకిస్తాన్తో కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత, శాస్త్రి, అయుబ్ ఖాన్ తాష్కెంట్ లో జరిగిన ఒక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. 1966 జనవరి 10న ఒప్పందాలపై సంతకాలు చేసిన మర్నాడే జనవరి 11న ఆయన హృద్రోగంతో అక్కడే మృతి చెందాడు. ఓ దేశాధినేత అదీ మరో దేశానికి అతిథిగా ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు వెళ్ళి అక్కడే అసహజ, అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం చరిత్రలో అంతకు ముందెప్పుడూ లేదు. అంతవరకు ఎలాంటి అరోగ్యకర ఇబ్బందుల్లేని వ్యక్తి 15 నిమిషాల్లో మృతి చెందినట్లు చెప్పాదంపై సందేహాలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. శాస్త్రి మనవడు సంజయ్... తమ తాతకు తాష్కెంట్‌లో హోటల్ బుక్ చేయాలనుకుని, ఆయనకు సోవియట్ ప్రభుత్వం ఒక కాటేజ్ కేటాయించిందని, అందులో టెలిప్రింటర్, టెలిఫోన్ కూడా లేవని పేర్కొన్నారు. మృతదేహం దిల్లీకి వచ్చినప్పుడు చూస్తే ఆయన నోరు, ముక్కు నుంచి రక్తం కారడం కనిపించిందని, ఆయన ఒంటిపై గాట్లు ఉన్నాయని, ఆయన రోజువారి కార్యక్రమాలను రాసుకొనే యాక్షన్ ప్లాన్ పుస్తకం కనిపించలేదని సంజయ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 1977లో శాస్త్రి మరణంపై దర్యాప్తుకు ఓ కమిటీని నియమించారు. 2009లో దక్షిణాసియాపై సిఐఎ దృష్టి పేరిట అనుజ్‌ధార్ అనే రచయిత పుస్తకం రాసేందుకు ఉపక్రమించాడు. ఇందుకోసం శాస్త్రి మరణానికి సంబంధించిన పత్రాలు కావాలంటూ సమాచార హక్కు చట్టం క్రింద భారత ప్రధాని కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. వీటి జారీకి పిఎమ్ఓ నిరాకరించింది. పైగా ఈ పత్రాల జారీ భారత సార్వ భౌమత్వానికి, అంతర్గత భద్రతకు, ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. సిఐఎ ప్రమేయాన్ని కూడా తక్కువగా అంచనా వేయలేం. పైగా ఆ సమయంలో సిఐఎలో డైరెక్టర్ ఆఫ్ ప్లాన్స్‌గా ఉన్న రోబర్ట్ క్రోలీ అమెరికాకు చెందిన గ్రెగరీడగ్లస్ అనే జర్నలిస్ట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ శాస్త్రితో పాటు భారత అణు పితామహుడు డాక్టర్ హోమీబాబా మరణాలకు సిఐఎ ప్రణాళికలు రచించి అమలు చేసిందని వెల్లడించారు. అయితే తన మరణానంతరమే ఈ ఇంటర్వ్యూను ప్రచురించాలని ఆయన డగ్లస్‌ను కోరాడు. శాస్త్రి, హోమీబాబా మరణాలు ఒకే నెలలో జరిగాయి. 60వ దశకంలో అమెరికాకు సహకరించని వివిధ దేశాల నేతల్ని హతమార్చడం సిఐఎ పనిగా పెట్టుకుంది. దీనిపై కేంద్రం రాజ్‌నారాయణ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యయనం నివేదిక ఇప్పటివరకు వెలుగు చూడలేదు. ఆఖరికి ఇది భారత పార్లమెంట్ లైబ్రరీలో కూడా అందుబాటులో లేదు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

కాంగ్రెస్ అభ్యర్థులు అబ్బ య్య గౌడ్,

# సిద్ధ తిరుపతిలను ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**



**సుల్తానాబాద్, జనవరి 10(నినాదం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగు తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హామీ ఇచ్చారు. ఎన్నడు లేని విధం గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుం దని అన్నారు. మూడు వార్డుల్లో 75 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని , నాలుగు కోట్లతో 13, 14 వార్డులను అభివృద్ధి సంక్రాంతి తర్వాత ప్రా రంభిస్తామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, జనవరి 10(నినాదం):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్యనేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అశ్వరావుపేట మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ దిశలో కార్యకర్తలు, నాయకులు, సమిష్టిగా పనిచేసే గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు.



# కర్ల రాజేష్ సంఘటనలో నిందితులను వదిలిపెట్టేది లేదు

**కర్ల రాజేష్ లాంటి సంఘటన రాష్ట్రంలో ఎక్కడ జరగొద్దు**
**కోదాడలో కార్ల రాజేష్ సంతాప సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

**కోదాడ,జనవరి 10(నినాదం):** కస్టడీలో చిత్రహింసలు గురి కావడంవలనే కర్ల రాజేష్ మృతి చెందాడని, మృతికి బాధ్యులైన చిలుకూరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. కోదాడ పట్టణంలో కర్ల రాజేష్ సంతాప సభలో ఆయన పాల్గొని రాజేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కర్ల రాజేష్ వంటి సంఘటన రాష్ట్రంలో మరెక్కడ జరగద్దన్నారు.చిలుకూరు ఎస్సై పైన చర్య తీసుకోవడంలో ఉన్నత స్థాయి పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామన్నారు. మాది టగలంటే పోలీసులకు, రాజకీయ నాయకులకు చిన్న చూపు ఉందన్నారు. చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడుతున్నది స్థానిక ప్రజా ప్రతినిధులైననివీరు భవిష్యత్తులో రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన జిల్లా



అధ్యక్షులు కూడా రాజేష్ కుటుంబానికి మద్దతుగా వచ్చి పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. ఈ నెల 17న సూర్యాపేటలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి,రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంతాప సభకు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిన కోదాడ బస్టాండ్

**కోదాడ,జనవరి10 (నినాదం) :** సంక్రాంతి పండుగకు మరో రెండు రోజులే సమయం ఉండటంతో సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో శనివారం కోదాడ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాల నుండి వచ్చే ప్రయాణికులు ఇక్కడ బస్సులు మారుతుండటంతో పాటు, స్థానికంగా వివిధ ప్రాంతాలకు



వెళ్లే వారు భారీగా తరలివచ్చారు. బస్టాండ్ ఆవరణ అంతా జనసందోహంతో నిండిపోయింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, రద్దీ నియంత్రణ కష్టంగా మారింది. ప్లాట్‌ఫారమ్‌లన్నీ ప్రయాణికులతో నిండిపోవడంతో ఎక్కడ చూసినా పండుగ కోలాహలం కనిపిస్తోంది

# ఉచిత రెసిడెన్షియల్, శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా అధికారి బి శశికళ**

**నల్లగొండ ప్రతినిధి, జనవరి 10( నినాదం) :** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్సి స్టడీ సర్కిల్స్‌లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్ , అర్ అర్ బి , యస్ యస్ సి పోటీ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా తేదీ 09 నుండి నల్గొండ జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశాలు పోటీ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుందిదరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి ఈనెల 30 పరీక్ష యొక్క హాల్ టికెట్లు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. పోటీ పరీక్ష ఫిబ్రవరి 8 వ తారీకు ఆదివారం నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుంది శిక్షణ ఫిబ్రవరి 20, నుంచి మొదలై జూలై 2026 న ముగుస్తుందని తెలిపారు.యస్.సి., యస్.టి., బి.సి (బిసి-ఇ మరియు పిడబ్ల్యూడి) లకు చెందిన డిగ్రీ పరీక్షఅబశ్రీశ్రీ ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూకులం సర్టిఫికెట్ఏప్రిల్ 1, 2025 తరువాత తీసిన ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ సంతకం,అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని దరఖాస్తు చేసుకోగలరు.గతంలో స్టడీ సర్కిల్స్ లో 5 నెలల కోచింగ్ తీసుకున్న లేదా సివిల్ సర్వీసెస్ స్టేట్ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన వారికి అర్హత లేదని గమనించగలరుఇతర వివరాల కొరకు సంప్రదించు నంబర్స్8465035932,, 9603167257,9010895239



## నగరంలో అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం)**

నగర అభివృద్ధి లక్ష్యంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అమృత్ –2 పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మ్యాన్‌హోల్స్ పనులను నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ వర్క్స్,వాటర్ ట్యాంకుల పనులు, నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన అన్ని నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. టీయూఎఫ్ ఐడిసీ ఫండ్ కింద ప్రతి డివిజన్‌కు కోటి చొప్పున అభివృద్ధి మరియు మరమ్మతు పనుల కోసం టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, నాణ్యమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రామర్తి చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేసి, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా అవసరాలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని, బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇందూరు నగర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ఆశయంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, ఇంచార్జి మున్సిపల్ ఈఈ నాగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.




## మల్లెలమడుగులో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ అధికారులు: సర్పంచ్**

**అశ్వాపురం, జనవరి 10 (నినాదం):**

మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్‌తో కలిసి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధిని సందర్శించి తక్కువ వోల్టేజ్, తరచూ కరెంటు అంతరాయం, పాత విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత సమస్యలను గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ మచ్చ నర్సింహారావు మాట్లాడుతూ... గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సదుపాయాలు మెరుగుపడితేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే సరిచేసే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ప్రజా బాట కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మణిదీప్, ఫోర్ మెన్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ పెద్దిరాజు, లైన్మెన్ శ్రీనివాస్, సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు మంచి స్పందన చూపుతూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.



## తాటి వారి ఓణీల అలంకరణకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరు

**అశ్వాపురం, జనవరి 10 (నినాదం)**

తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని ఉరవపల్లి కొత్తూరు గ్రామంలో తాటి శ్రీను–బేబీ దంపతుల తనయురాలు చిన్నారి శ్రీ సాయి ఓణీల అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ముఖ్య అతిథిగా హాజరైన పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలో బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , మల్లెల మడుగు గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు,ఓరుగంటి రమేష్ , గాదె కేశవరెడ్డి, మండల స్థాయి ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

**22,40,000 జరిమానా విధించిన కోర్టు**

**పోలీసు కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం) :**



నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల్లో 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసు కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 5 నుంచి 9వ తేది వరకు వాహన తనిఖీలు నిర్వహించగా మొత్తం 232 కేసుల నమోదు చేయగా వీరందరినీ సంబంధిత కోర్టులలో హాజరుపరచగా 232 మందికి కోర్టులో హాజరుపర్చగా రూ.22,40,000 జరిమానా విధించగా, వీరిలో ఆరుగురికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని సీపీ తెలిపారు.

# సావిత్రిబాయి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి





**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ పురస్కారాలు 2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి , బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని గుర్తు చేశారు. 3 ఏళ్ల చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీ–ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు, యువత కోసం స్కిల్ యూనివర్సిటీ, మహిళల కోసం మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమన్నారు. గేమ్స్, జోన్–స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా ఉంచే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వ స్కూళ్లు ప్రైవేటు స్కూళ్లకు పోటీగా నిలుస్తున్నాయని, పదో తరగతి ఫలితాల్లో శాతానికి శాతం ఉత్తీర్ణత రావడం గర్వకారణమని అన్నారు. మహిళలకు వడ్డీరహిత రుణాలు, ఉపాధ్యాయ నియామకాలు, గృహ నిర్మాణ పథకాలపై ప్రభుత్వ కట్టుబాటు కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామ కృష్ణ బిసిటియు నాయకులు మహేందర్, విజయలక్ష్మి , స్వప్న, ప్రతభ, నరాల సుధాకర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీఈఓ అశోక్, మాజీ జెడ్పీ చైర్మన్ విట్టల్ రావు, కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న, రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమితి సింగారం గ్రామపంచాయతీలో పరాకాష్టకు చేరిన నిర్లక్ష్యం

**రేణుక అక్షర మహిళ మండలి**

**మణుగూరు జనవరి 10 (నినాదం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సమితి సింగారం గ్రామపంచాయతీలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని రేణుక అక్షరమైన మండలి ఆరోపించింది. శనివారం పార్టీ కార్యాలయంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు ఆరోపించారు. సమితి సింగారం గ్రామపంచాయతీలో రాజీవ్ గాంధీ నగర్, రాధిక స్కూలు పరిసరాల్లోని మురికి కాలువలు పంచాయతీ పాలన వైఫల్యానికి నిదర్శనంగా మారినట్లు వారి ఆరోపించారు. ప్రజలు వందలసార్లు పంచాయతీ కార్యాలయానికి మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కావడం లేదని వారు ఆరోపించారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కాదు ప్రజల ఆరోగ్యం పై జరుగుతున్న ప్రస్థాగత దాడి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగు కాలువలు డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోయి దుర్వాసన దోమలు బెడద అంటు వ్యాధులు ముప్పు రోజురోజుకు పెరుగుతున్న పంచా యతీ సిబ్బందికి గాని సంబంధిత అధికారులకు గాని మొద్దు నిద్ర వీడటం లేదని వారు ఆరోపించారు. పంచాయతీ అధికారులు కుర్చీలో కూర్చొని పాలన తప్ప ప్రజల్లోకి రాకుండా గల్లీలోకి రాకుండా సేవలు అందించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. పాలకులు కళ్ళు మూసుకొని ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ప్రజల సహనం పరీక్షించే చర్యగా మారిందని వారు హెచ్చరిస్తున్నారు. సోమవారం లోపు కాలువలు పూర్తిగా పరిశుభ్రత చేయకపోతే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అధికారులను విధుల నుంచి తొలగించాలంటూ జిల్లా కలెక్టర్ గారిని కూడా కోరుతున్నామని వారు పేర్కొన్నారు. వారు ప్రజల తరఫున పనిచేయాల్సిన అధికారులు ప్రజలకు ప్రాణాలు కంటే పాలకుల కుర్చీలే ముఖ్యమని వారు ఆరోపించారు. పంచాయతీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి బాధ్యులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే అధికారులు స్పందించకపోతే ప్రజల పక్షాన నిలబడి సమితి సింగారం పంచాయతీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. నిర్లక్ష్యంగా పనిచేసే పంచాయతీ అధికారులు అసమర్థత సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని వారి జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నారు. రాజీవ్ గాంధీ నగర ప్రజలకు రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు నిత్యం అండగా ఉంటామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డి బోయిన రేణుక, బాడిస పార్వతి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 10:(నినాదం)**



సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఖమ్మం నగరం, పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలు దెబ్బతినకుండా పోలీస్ పహారాను మరింత కట్టు దిట్టం చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సంక్రాంతి సెలవుల సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో దొంగత నాల నియంత్రణకు ప్రత్యేక చర్య లు చేపట్టామని కమిషనర్ తెలిపా రు. నగరవ్యాప్తంగా రాత్రి వేళల్లో బీట్ గస్తీ, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశామని చెప్పారు. కమిషనరేట్ పరిధిలోని కాలనీలతో పాటు బస్టాండ్‌లు, ఆటో అడ్డాలు, రైల్వే స్టేషన్లలో కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో నగదు, బంగారు ఆభరణా లు, విలువైన వస్తువులను ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లాలని లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పక్కింటి వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం ద్వారా రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసుల నుంచి అదనపు భద్రత లభిస్తుందని తెలిపారు.అనుమా నాస్పద వ్యక్తులు లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాల ని సూచించారు. ప్రజల సహకారం తోనే దొంగతనాలను పూర్తిగా ని యం త్రించగలమని పోలీస్ కమి షనర్ సునీల్ దత్ పేర్కొన్నారు.

## సోమనాథ్ ఆలయ విధ్వంసానికి వెయ్యేళ్లు.. పునరుద్ధరణకు 75 ఏళ్లు

**హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి**

**బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం) :**



భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన సోమనాథ్ పుణ్యక్షేత్రంపై 1026 జనవరిలో గజిని మహమ్మద్ చేసిన క్రూరమైన దాడికి వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు నిజామాబాద్ నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం వినాయక నగర్ మండలం కోట గల్లిలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్ ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి , శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాటి కార్తీక్ మాట్లాడుతూ ఆనాడు విదేశీ ఆక్రమణదారులు సోమనాథ్ ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా నేడు ఆ క్షేత్రం అత్యంత వైభవంగా వెలుగొందుతోందని అన్నారు. ఆలయ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు పూర్తవుతున్న తరుణంలో మన చారిత్రక కట్టడాలను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. కోటగల్లిలోని మార్కండేయ ఆలయ ప్రాంగణాన్ని కాలనీవాసులతో కలిసి శుద్ధి చేసిన అనంతరం, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. సనాతన ధర్మంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిని స్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు ఇపకాయల కిషోర్, ప్రధాన కార్యదర్శి దోర్నాల రవి, వాసం జయ, బల్ల లక్ష్మి , పల్నాటి శ్రీలక్ష్మి , కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో తప్పులను సరి చేయాలి

**సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం)**



ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరి చేయాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ నగరంలోని 10, 11 వార్డులో ఉన్న ఓటర్ లిస్ట్ లలో ముఖ్యంగా అర్సపల్లి, ఆటోనగర్, గాజులపేట, గాంధీ చౌక్, ఇంద్రాపూర్, ఆర్ఆర్ చౌరస్తా, మాలపల్లిలో ఒకదానికి ఒకటి సంబంధం లేకుండా ఓట్లు జంప్ అయ్యాయన్నారు. ఈ రెండు వార్లలో దాదాపు వెయ్యి ఓట్లకు పైగా నిజామాబాద్ అని పెట్టి ఇంటి నంబర్ మాత్రమే ఉందని, ఎలాంటి వార్డు పేరు లేకుండా ఉన్న ఓట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. మరికొన్ని ఓటర్ లిస్టులో ఎన్ జెడ్ బి ఉన్నాయని కాబట్టి ఓటర్ లిస్ట్ లో ఉన్న అవకతవకలని సరిచేయాలన్నారు. అన్ని పార్టీలతో సమావేశం అయిన తర్వాతనే ఓటర్ లిస్ట్ ఫైనల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు అనిత, దీపిక, పార్టీ సభ్యులు శ్రీదేవి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు నాగర్ కర్నూల్ తాలూకా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 10 ( నినాదం)**

నాగర్ కర్నూల్ తాలూకా 2026 వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మాట్లాడుతూ సంఘం సభ్యులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. అధ్యక్షులు తీగల సుభాష్, ప్రధాన కార్యదర్శి పాలమూరు సతీష్ కుమార్ కోశాధికారి తీగల జగదీష్, తో పాటు కుల పెద్దలు పాలమూరు వెంకటయ్య , తీగల వెంకటస్వామి, ఖానాపురం సత్యం, తిమ్మాజిపేట లక్ష్మీనారాయణ, పిడికిళ్ల పాపమ్మ , మలిశెట్టి పద్మమ్మ జనరల్ కమిటీ సభ్యులు , యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన

**త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**అశ్వాపురం, జనవరి 10 (నినాదం)**

మారెళ్ళపాడు 1 & 2 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు శుక్రవారం పరిశీలించారు. ప్రాజెక్ట్ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు త్వరితగతిన నీటిని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టులు రైతుల జీవనాధారమని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు స్పందిస్తూ మారెళ్ళపాడు 1 & 2 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను వచ్చే మార్చి నెల నాటికి పూర్తిచేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**టీఎన్జీవోస్ నేతల హాజరు... విజేతలకు బహుమతుల ప్రదానం**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 10:(నినాదం)**



తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస ర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వ ర్యంలో శనివారం ప్రభుత్వ ఎస్సీ బాలుర కాంప్లెక్స్ హాస్టల్స్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు టీఎన్జీవోస్ నాయకులు, మహిళా వసతి గృహ సంక్షేమ అధికారిణి లు, వారి తరపున ఒక్కో విద్యార్థి, ఒక్కో వర్కర్ పెద్ద సంఖ్యలో పాల్గొ ని ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేసి ప్రేక్షకులను అలరించారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మా రావు అధ్యక్షతన జరిగిన బహుమ తి ప్రధానోత్సవ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ కళలను పరిరక్షించ డంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని, మహిళల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇవి మంచి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. పోటీలో పాల్గొన్న వారం దరూ ఎంతో నైపుణ్యంతో ముగ్గు లు వేశారని ప్రశంసిస్తూ, కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొ న్నారు.ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి బాలికల కళాశాల వస తి గృహం, నేలకొండపల్లి, రెండవ బహుమతి బాలికల హాస్టల్ (ఏ), ఖమ్మం, మూడవ బహుమతి బీసీ బాలికల కళాశాల వసతి గృహం (పాలేరు), ఖమ్మం సాధించాయి. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ప్రతి టీంకు రూ.100 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఉపాధ్య క్షులు ఎర్ర రమేష్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, రాధికా రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ మృదుల, ఈసీ మెంబర్ ఎన్. విజయ, ఫోరం జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, ప లువురు వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

**పూర్తిగా ఆగిపోయిన మంటలు**

**స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి**

**ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు**





**కోనసీమ, జనవరి 10 (నినాదం):** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

## బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న

### మంటలు అదుపులోకి రావడంతో అధికారులకు అభినందన

**కోనసీమ, జనవరి 10 (నినాదం):** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి రావటంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఓఎన్జీసీ వేల్‌కు బీఓపీ ఫిక్స్ చేసిన ఓఎన్జీసీ అధికారులను మంత్రి అభినందించారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. మలికిపురం మండలం ఇరుసుమండ సమీపంలో ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. కాగా, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. మరోవైపు మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు.

## థంక్యూ సార్..

### డిప్యూటీ సీఎంకు చిన్నారుల షేక్ హ్యాండ్




**గొల్లప్రోలు, (నినాదం):** గొల్లప్రోలులోని హౌజింగ్ కాలనీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మనసుకు హత్తుకునే ఓ సంఘటన జరిగింది. తన కాన్వాయ్ నుంచి డిప్యూటీ సీఎం కిందకు దిగి నూతనంగా సుద్దగడ్డ వాగుపై నిర్మించిన నూతన వంతెనను సందర్శిస్తున్నారు. వంతెన నిర్మాణమైన తీరు, పనుల్లో నాణ్యతను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా కొందరు చిన్నారులు తమ చేతుల్లో థంక్యూ డిప్యూటీ సీఎం సార్ అని ప్లకార్డులను చేతబట్టుకొని ఆయన వైపు ఎంతో ఆతృతగా చూస్తున్నారు. డిప్యూటీ సీఎంను కలవాలని ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. అయితే సెక్యూరిటీ ప్రోటోకాల్ దాటుకొని ఆయన్ను కలవడం అంటే మాటలు కాదు కదా.. కానీ ఆ చిన్నారుల ఆనందం కోసం స్వయంగా పవన్ కళ్యాణ్ స్పందించారు. వారిని తన వద్దకు రప్పించుకున్నారు. స్వయంగా తమ అభిమాన నాయకుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పిలవడంతో పిల్లల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ప్లకార్డులో చేతుల్లోనే పట్టుకొని ఆయన వద్దకు పరుగున వచ్చారు. షేక్ హ్యాండ్ ఇచ్చి థ్యాంక్స్ చెప్పేందుకు పోటీపడ్డారు. వారి కంగారును గమనించిన డిప్యూటీ సీఎం ఒక్కొక్కరికి షేక్ హ్యాండ్ ఇచ్చి.. తనకు పిల్లలంటే ఎంత అభిమానమో చాటుకున్నారు. ప్లకార్డును చేతిలోకి తీసుకొని చూస్తూ.. వెల్కం అంటూ చిన్నారులకు చెప్పారు. ఇరువురి మధ్యన ఆదరాభిమానాలను చూసినవారు అబ్బో పిల్లలకు భలే చాన్స్ దొరికిందిలే అనుకున్నారు. ఏది ఏమైనా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను కలిసి షేక్ హ్యాండ్ ఇవ్వడమంటే అభిమానాలకు అదొక పండగ మరీ!!

## కోల్‌కతా వీధుల్లో దువ్వాడ జంట సందడి..



**అమరావతి, (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో నిత్యం వార్తల్లో నిలిచే వివాదాస్పద జంట, వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దివ్వెల మాధురి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. ప్రస్తుత వీరిద్దరూ పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో పర్యటిస్తున్నారు. అక్కడి వీధుల్లో సామాన్యుల తరహాలో రోడ్ల వెంట తిరుగుతున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్శిస్తున్నాయి. కోల్‌కతాలోని రద్దీగా ఉండే ఒక మార్కెట్ ప్రాంతంలో దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి కలిసి నడుచుకుంటూ వెళ్తుండగా తీసిన ఓ వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. అందులో వీరిద్దరూ సాధారణ దుస్తుల్లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చుట్టుపక్కల వారు గుర్తుపడతారనే ఎలాంటి సంకోచం లేకుండా, కోల్‌కతా వీధుల్లోని పాత కాలపు ట్రామ్ లైన్లు, చారిత్రక కట్టడాల మధ్య వారు విహరిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వైద్య రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం

**నిమ్మల రామానాయుడు**



**గోదావరి, (నినాదం):** రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలోని ఆయుర్వేద ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్షించారు. అనంతరం జిన్నూరులో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచామన్నారు. ఆయుర్వేద, అల్లోపతి వైద్య సేవలు రెండింటికీ సమాన ప్రాముఖ్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అదే విధంగా పాలకొల్లు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటే లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా విధ్వంసం చేశారని విమర్శించారు. కాని కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయన్నారు. అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి వచ్చిందన్నారు. పెండింగ్ పనులను కూడా పరుగులెత్తించడం జరుగుతోందని తెలియజేశారు. ప్రజల సంక్షమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రకటించారు.

## పండగ సందర్భంగా నిలువు దోపుడీ..

### ప్రైవేటు ట్రావెల్స్‌కు ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి, (నినాదం):** పండుగ రద్దీని అసరాగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయి. ఇష్టమొచ్చినట్లు రేట్లు పెడుతూ ప్రయాణికుల నుంచి డబ్బులు దోచుకుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. దీంతో ఏపీ రవాణా శాఖ సీరియస్ అయింది. ప్రైవేటు దోపిడీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. టికెట్ ధరలు పెంచేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించింది. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆర్టీసీ ఛార్జీల కంటే గరిష్టంగా 50 శాతం మాత్రమే ప్రైవేటు ధరలు ఉండాలని స్పష్టం చేసింది. అంతకు మించితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించింది. సంక్రాంతి పండగ సెలవులు ముగిసే వరకూ అన్ని జిల్లాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించింది. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తామని అధికారుల చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్ లైన్ 9281607001 ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని ప్రైవేటు ట్రావెల్స్ బస్సులోనూ ఈ నెంబర్‌ను డిస్‌ప్లే చేయాలని ఆదేశించారు.

## బెంగళూరులో జగన్ ఆస్తులు

### యనమల సంచలన ఆరోపణలు

**కడప, (నినాదం):** ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బెంగళూరులో ఉంటున్న విషయం తెలిసిందే. అయితే ఇలా ఉండటంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రశ్నల వర్షం కురిపించారు. అంతేకాదు అక్రమ ఆస్తులు దాచుకునేందుకే ఆ రాష్ట్రంలో జగన్ ఉంటున్నారని ఆరోపించారు. ఏపీలో రాజకీయం చేస్తూ జగన్ బెంగళూరులో ఉంటున్నారని సెటైర్లు వేశారు. ఆస్తులు దాచిపెట్టుకుంటున్నారు కాబట్టే జగన్ అక్కడ ఉంటున్నారని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని యనమల నిలదీశారు. కాగా గత ఐదేళ్లలో అప్పటి ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నాయకుల ఇదే రకమైన విమర్శలు కురిపించారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఉంటారని, అమరావతిలో ఇల్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కూటమి నాయకులు కూడా జగన్ పై అదే విధంగా విమర్శలు కురిపిస్తున్నారు. ఏపీలో కాకుండా బెంగళూరులో ఉంటున్నారని విమర్శిస్తున్నారు.

## పండగ వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్

- **హైదరాబాద్ - విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లు**




**అమరావతి, (నినాదం):** సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్ - విజయవాడ మార్గంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 10 అదనపు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లుగా ప్రకటించింది. సాధారణంగా పండుగ సమయాల్లో రెగ్యులర్ రైళ్లన్నీ నెలల ముందే నిండిపోవడంతో, సొంతూళ్లకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిణామంతో తాజాగా రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రయాణికులకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఈ నెల 11, 12, 13, 18, 19వ తేదీల్లో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని.. ఇవి ప్రతిరోజూ ఉదయం 6:10 గంటలకు హైదరాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కోసం ఈ నెల 10, 11, 12, 17, 19వ తేదీల్లో మధ్యాహ్నం 2:40 గంటలకు విజయవాడ నుంచి ట్రైన్లు బయలుదేరుతాయని సౌత్ సెంట్రల్ రైల్వేస్ అధికారులు పేర్కొన్నారు. తాజాగా ఈ ప్రత్యేక రైళ్లలో కేవలం రిజర్వేషన్ ఉన్నవారే కాకుండా, సాధారణ ప్రయాణికులకు కూడా ప్రాధాన్యతనిచ్చారు. కాగా, ఈ ట్రైన్లలో ఛైర్ కార్, జనరల్ బోగీలు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి.

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

**నదీ తీరాల్లోనే**

**నాగరికత వెల్లి విరిసింది**


**సింధూ నాగరికత గురించి**

**జగన్ చదివితే మంచిది**

**గొడవలు పడితే**

**నష్టపోయేది తెలుగువారే**


**మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, (నినాదం):** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు. ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన దానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## సంక్రాంతి పందేల జోష్..

**గోదావరి జిల్లాల్లో హెూటళ్లు, లాడ్జీలు హౌస్ ఫుల్**



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సందడి మొదలైంది. పట్నం పల్లెబాట పట్టగా.. బస్సులు, రైళ్లన్నీ ఫుల్లయ్యాయి. సొంతవాహనాల్లో సొంతూరికి వెళ్తుండటంతో హైవేలపైనా వాహనాల రద్దీ దర్శనమిస్తోంది. ఆంధ్రాలో సంక్రాంతి అంటే అందరికీ ముందు గుర్తొచ్చేది ఉభయ గోదావరి జిల్లాలు. అతిథులకు ఆతిథ్యమివ్వడంలో వాళ్లకు సాటి ఎవరూ లేరన్న నానుడి ఉంది. అందుకు తగ్గట్టే అక్కడ ఏర్పాట్లు ఉంటాయి. ఇక గోదావరి జిల్లాల్లో కోడి పందేలు ఏ స్థాయిలో జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కోట్ల రూపాయలు పందేల కోసం చేతులు మారనున్నాయి. కోడి పందేలకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పుకునే భీమవరంలో ఈసారి పండుగ జోష్.. గతేడాదికంటే డబుల్ గా కనిపిస్తోంది. ఇక్కడి కోడి పందేలను చూసేందుకు ఏపీలో ఉన్నవారే కాదు.. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా జనం తరలివస్తుంటారు. దీంతో భీమవరంతో పాటు చుట్టుపక్కల టౌన్లలో ఉన్న లాడ్జీలు, హెూటళ్లలో గదులకు భారీ గిరాకీ ఏర్పడింది.

**మూడు రోజుల ప్యాకేజీ రూ.లక్ష**

భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, కాకినాడ, రాజమండ్రి వంటి పట్టణాల్లో సుమారు 150 హెూటళ్లలో ఒక్క గది కూడా ఖాళీగా లేదంటే.. డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అంచనా వేయొచ్చు. ఈ డిమాండ్ ను సాకుగా చూపించి.. హెూటళ్లు, లాడ్జీల యజమానులు గదుల అద్దెలను భారీగా పెంచేశారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా.. రద్దీ ఉన్నప్పుడే తమకు నాలుగు రూపాయలు వెనకేసుకునే అవకాశం వస్తుందంటున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు రూ.1000 – రూ.5000 ఉండే గది అద్దెను ప్యాకేజీల కింద డివైడ్ చేశారు. మూడురోజులకైతే రూ.30 వేలు నుంచి రూ.60 వేలు వరకూ డిమాండ్ చేస్తున్నారు. కొన్ని స్టార్ హెూటళ్లలో అయితే ఒక్కో గదికి రూ.లక్ష వసూలు చేస్తున్నారు. గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు వచ్చిన పర్యాటకులు తప్పక యజమానులు అడిగిన అద్దెను చెల్లించి ఉంటున్నారు. రాజకీయ నాయకులు కూడా గెస్ట్ హౌస్ లను ముందే రిజర్వ్ చేయడంతో పర్యాటకులకు వసతి కష్టాలు మొదలయ్యాయి. కల్యాణ మండపాలు, హెూమ్ స్టేలు సైతం అద్దెకు తీసుకుంటున్నారు.

**తాడేపల్లిగూడెంలో భారీ కోడిపందెంకు సిద్ధం**

కోడిపందేల విషయానికొస్తే.. ఈసారి బరుల వద్ద పందేల జోరు మరింత పెరగనుంది. నిర్వాహకులు ఇప్పటికే పందెం రాయుళ్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం ప్రకారం ఈసారి తాడేపల్లిగూడెంలో రూ.2.5 కోట్లతో భారీ పందెం జరగనుండగా.. సీసలి, నారాయణపురం, చినఅమిరం వంటి ప్రాంతాల్లో రూ.కోటి పందేలు వేసేందుకు సిండికేట్లు సిద్ధమవుతున్నాయి. గతేడాది కోడిపందేల్లో గెలిచిన పందెంరాయుళ్లను బరులకు రప్పించేందుకు పోటీ పడుతున్నారు. గోదావరి జిల్లాల్లో కోడిపందేలు చూసేందుకు సినీ ఇండస్ట్రీ సెలబ్రిటీలు కూడా విచ్చేస్తారు.

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత సజ్జల విమర్శలు

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విభజన తర్వాత పదేళ్లపాటు హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉన్నప్పటికీ, చంద్రబాబు నాయుడు కేవలం 'ఓటుకు నోటు' కేసులో దొరికిపోయి భయంతోనే ఏపీకి పారిపోయి వచ్చారని ఆరోపించారు. ఒకవేళ హైదరాబాద్‌లోనే ఉండి ఉంటే రాష్ట్రం సహజంగా అభివృద్ధి చెందేదని, ఇప్పుడు అమరావతి పేరుతో వేల కోట్ల ప్రజాధనం వృథ అయ్యే పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమరావతిని ఎప్పుడూ వ్యతిరేకించలేదన్నారు. కేవలం ప్రజాధనం వృథ కావొద్దనే ఉద్దేశంతోనే పాలనా వికేంద్రీకరణను ప్రతిపాదించారని స్పష్టం చేశారు. జగన్ తన నివాసం, వైసీపీ పార్టీ కార్యాలయాన్ని కూడా అమరావతి ప్రాంతంలోనే నిర్మించుకున్నారని పేర్కొన్నారు. కానీ చంద్రబాబు మాత్రం ఇప్పటికీ అక్రమ నివాసంలోనే ఉంటున్నారని ఎద్దేవా చేశారు. అమరావతిని వైసీపీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని ప్రకటించారు. అయితే కూటమి ప్రభుత్వం చెబుతున్న అమరావతి ప్రాజెక్టు "మదర్ ఆఫ్ ఆల్ స్కామ్సు అని సజ్జల విమర్శించారు. పెద్ద ప్రాజెక్టుల పేరుతో బడ్జెట్‌ను ఇష్టానుసారంగా పెంచుతున్నారని ఆరోపించారు. అంత డబ్బు ఖర్చు చేయడం అవసరమా అని జగన్ ప్రశ్నిస్తే దానికి ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందన్నారు. కూటమి నేతలు జగన్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. జగన్ గతంలో విశాఖపై ఫోకస్ పెట్టినట్లుగానే, ఇప్పుడు చంద్రబాబు కూడా అదే బాటలో నడుస్తున్నారని గుర్తుచేశారు. 50 లక్షల చదరపు అడుగుల్లో సెక్రటేరియట్ నిర్మించి ఏం చేస్తారో అర్థం కావడం లేదని, రైతులకు చేయాల్సిన పనులు చేయడం లేదని ఎద్దేవా చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి కీలక ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం నోరు మెదపడం లేదని, అమరావతి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

## ఇంద్రకీలాద్రిపై నిర్వహణ లోపం..

- **భక్తులకు షాక్**



**విజయవాడ, (నినాదం):** ఇంద్రకీలాద్రిపై కొలువైన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహణ లోపం బయటపడింది. అయితే భక్తులు అప్రమత్తం కావడంతో పెనుముప్పు తప్పినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే ఆలయ ప్రాంగణంలోని ఉచిత ప్రసాద వితరణ కేంద్రం వద్ద భక్తులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. శనివారం జరిగిన ఈ ఘటనలో భక్తులెవ్వరికి ఏమి కాలేదు. అయితే ప్రసాదం తీసుకోవడానికి వస్తున్న భక్తులకు విద్యుత్ షాక్ తగలడంతో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న దేవాలయ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం యధావిధిగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అయితే నిర్వహణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు దర్శించుకునే అమ్మవారి దేవస్థానంలో ఇటువంటి నిర్లక్ష్యం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని.. ఆదాయంపై కాకుండా దేవాలయ పవిత్రత, భక్తుల భద్రతపై ఫోకస్ పెంచాలని కోరుతున్నారు. శుక్రవారం శ్రీచక్ర అర్చనకు వినియోగించిన పాలల్లో పురుగులు రావడం కూడా భక్తుల్లో తీవ్ర కలవరానికి కారణమైంది. నిల్వ ఉంచిన పాలను అమ్మవారి పూజలో వినియోగించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తాజా పాలను నేరుగా గోవులను సేకరించి వినియోగించాల్సి ఉండగా.. ఇటువంటి చర్యకు పాల్పడడం సర్వత్రా విమర్శలకు కారణమైంది. అంతేకాకుండా గతేడాది డిసెంబరులో దేవస్థానం బోర్డు, విద్యుత్ శాఖ మధ్య రూ.3.08 కోట్ల విద్యుత్ బకాయిల వివాదం కూడా తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో భక్తుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఏకంగా సీఎం కార్యాలయమే ఈ వివాదంపై జోక్యం చేసుకొని పరిష్కారించాలని ఆదేశించడంతో.. ఎట్టకేలకు సద్దుమణిగింది. ఎంతో పవిత్రమైన ఇంద్రకీలాద్రిపై ఇలాంటి భద్రతా లోపాలు, అపచారాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.


Editorial

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చని ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజ వాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెల్లో మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకుతున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో పాశర్లపూడిలో సంభవించిన బ్లోఅవుట్ అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఫిహెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైపులైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇతర పెట్రోలియం సంస్థలు ఆ ప్రాంత ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మంటలను ఇప్పటికీ చాలా మంది మరచిపోలేదు. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో బ్లో జెట్ కూడా ఆర్పడానికి వారమైనా పట్టొచ్చని చెప్తారు. అది1995 సంవత్సరం.. జనవరి నెల 8 తారీఖు. ఆకుపచ్చని దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతలో ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అని తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగిసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19నెంబర్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. ఆ మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకేజీ చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళల్లో కొన్ని కిలోమీటర్ల పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లోఅవుట్‌గా రికార్డులకెక్కింది. అప్పట్లో దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణుల సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్థిక నష్టం మాత్రం భారీగా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అదుపుచేసేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగిసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. విస్ఫోటనం జరిగిన బావిని 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో ప్రెజర్ అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసు కోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

## ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు
## రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం



**అమరావతి,జనవరి10(నినాదం):** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాం తాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్ష పాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతు లు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోం దని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమ యం లో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిం ది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకా రులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖా తంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అనూహ్యంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

## జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు.. అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు

**అమలాపురం,జనవరి10(నినాదం):** సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నారు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు



తోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరో వైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# ప్రపంచ యువతకు దిక్సూచి స్వామి వివేకానంద

నేటి యువత ఆవశ్యకత మన దేశానికి ఎంతో అవసరం. యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ వారి లక్ష్యసాధనలో నిర్విరామ కృషి చేసినప్పుడే దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురాగలుగుతారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో లక్ష్యం, ఖచ్చితమైన మార్గం కలిగి ఉత్తమ లక్షణాలు గల యువత మన కనుచూపు మేరలో లేరని చెప్పవచ్చు. ఎక్కువ మంది యువతీయువకులలో తాము అనుకున్నది సాధించగలననే ఆత్మవిశ్వాసం కొరవడింది. ఒక విధంగా చెప్పాలంటే లక్ష్యం లేని వ్యక్తి చుక్కాని లేని పడవలాంటి వాడు.చుక్కాని లేనిదే పడవ నడవలేదు. ఎటు గాలి ఉధృతంగా ఉంటుందో అటువైపు వెళుతుంది. అలాగే నిర్దేశిత లక్ష్యం లేని వ్యక్తిపై ఏది తనపై ఎక్కువ ప్రభావం చూపుతుందో దాని మార్గంలోనే వెళ్ళటానికి ప్రయత్నిస్తాడు నేటి యువతకు మహా తత్వవేత్త భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను దేశ ఉన్నతిని, ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వివేకానందని మాటలు, ఉపన్యాసాలు స్ఫూర్తి కావాలి. నవభారత నిర్మాణానికి సంబంధించిన ఆలోచనను వివేకనందుడు మన ప్రపంచ యువతకు ఆనాడే బోధించిన వాటిని ఆలోచించి వాటి సాధనకు కృషి చేసే యువకులు కరువయ్యారని చెప్పవచ్చు. స్వామి వివేకానంద ఒక నిత్యం చైతన్య ప్రవాహం. సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సంప్రదాయాల ఉన్నతిని , గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన శక్తి క్షేత్రం. చికాగో ప్రసంగంతో భారతీయ విలువలను , హిందూమత విశిష్టతను అందరికీ పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా చేసి హిందూ అనేది కేవలం ఒక మతం కాదు. అది ఎన్నో విలక్షణమైన లక్షణాలు కలిగిన జీవన విధానం అని ముక్త కంఠంతో చెప్పారు. స్వామి వివేకానంద నేటి యువతకు ఒక ఆరాధ్యుడు కావాలి. ఆ మాహనీయుడు చూపిన మార్గంలో నడిచిన ప్రతి ఒక



యువకుడు,యువతి తమ లక్ష్యం సాధనలో విజయం పొందుతారనడంలో అతిశయోక్తి లేదు. నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం ఎందరో గొప్ప నాయకులకు తన ఉపన్యాసాలు , ప్రసంగాలు ఆదర్శంగా మారి ఆచరణీయం అవడం జరిగింది. గొప్ప శాస్త్రవేత్త అయిన ఐన్ స్టీన్ కూడా స్వామివివేనందుని బోధనలకు ఆకర్షితులై అనుకరించడం జరిగింది. అభాగ్యుల,అన్నార్తుల కష్టాలను రూపుమాపి సుసంపన్నమైన దృఢమైన భారతజాతి నిర్మాణానికి యువలోకం పట్టువీడని దీక్షతో పని చేయాలి . ప్రస్తుతం కాలం వివేకుని సందేశాన్ని ఆదర్శంగా తీసుకుని ఆచరించే సమయం ఆసన్నమైంది.యువతకు యవ్వనంలో ఉన్నామనే స్పృహ తెలియకపోవడమే వారికి అసలైన విషాదం అందుకు కారణమే వారు చేసే అదుపుతప్పిన కార్యకలాపాలు, విలాసాలు. యవ్వన సౌరభంలోని శక్తి ,దీప్తి వాడి,వేడిని ఆ వయసులోనే గుర్తించగలిగితే కాపాడుకోవడం వినియోగించుకోవడం ఎలానో తెలుస్తుంది అంతేకానీ అనవసర ప్రవర్తన,మితిమీరిన అలవాట్లను ఆసరగా చేసుకొని విషాద భావాలను సృష్టించుకుని జీవిత పతనానికి దగ్గర కాకూడదు. ప్రస్తుత కాలంలో యువత మహోత్తర శక్తిని దుర్వినియోగం చేస్తూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారు. యవ్వనం చేజారిన తర్వాత యవ్వనపు కాలం ప్రాధాన్యతను తెలుసుకున్న ఫలితం లేకుండా పోతుంది కావున యువత బలంతో, ధైర్యంతో, బాధ్యతతో తమ లక్ష్యాలను సాధించి ఘనకీర్తిని కలిగిన విజయ శిఖరాలను అధిరోహించాలి అప్పుడే మన తల్లిదండ్రులకు గురువులకు దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురాగలుగుతారు. యువత తలుచుకుంటే సాధించినది ఏదీ లేదు. స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకుని ప్రతి ఒక యువతీయువకుడు ఆ మాహనీయున్ని ఆదర్శంగా తీసుకుని ఆయన మాటలను ఆచరిస్తూ విజయపథంలో నడుస్తూ దేశానికి మంచి పేరు, ప్రతిష్టలను తీసుకురావాలి. వ్యక్తి నిర్మాణం తో జాతి నిర్మాణం తద్వారా దేశ పురోగతి సాధ్యం ఇది యువత గుర్తుయెరిగి నడుచుకోవాల్సిన అవసరం ఉంది. నేటి విపరీతమైన వింత పోకడల నడుమ యువ సంపద నిర్వీర్యం అవడం కొన్ని సంఘటనా ల్లో చూస్తూనే ఉన్నాం. పాలకులు, యువజన సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు యువతకు స్వామి వివేకానంద బోధనలు దరి చేరేలా, వివేకానందుని ఆలోచనలను ఆచరణలో చూపేలా ప్రయత్నాలు చేయాలి.

**వంశీకృష్ణ గౌడ్.బండి**
**ఎబివిపి పూర్వ విద్యార్థి నాయకులు**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9550837962**




## చంద్రబాబు అపరభగీరథుడు
## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అనంతపురం,జనవరి10 (నినాదం):** సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండి పడ్డారు. అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండి పడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరిం పులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

## గ్రీన్‌ల్యాండ్ స్వాధనం తప్పదు
# మరోమారు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, జనవరి10(నినాదం):** అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటా యని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటి అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.

# జై జవాన్, జై కిసాన్ నినాద రూపశిల్పి లాల్ బహదూర్ శాస్త్రి

**(11 జనవరి స్వతంత్ర భారత 2వ ప్రధాని "లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి" సందర్భంగా)**

స్వతంత్ర భారత రెండవ ప్రధాన మంత్రి, పరమ దేశభక్తుడు, అద్వితీయ దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి 11 జనవరి 1966న ఉజ్బెకిస్తాన్, రష్యాలో ఉదయం తుది శ్వాస విడిచారు. 1965 ఇండో-పాక్ యుద్ధం తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించేలా ప్రయత్నాల్లో భాగంగా "తాష్కంట్ ఒప్పందం"లో సంతకం చేయడానికి వెళ్లిన లాల్ బహదూర్ శాస్త్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించం, మరణానంతరం పోస్ట్‌మార్టమ్ కూడా చేయకపోవడం, గుండె పోటుతో మరణించారని అధికారిక ప్రకటన చేయడం గత 60 ఏండ్లుగా వారి మరణం వీడని మిస్టరీఅబశ్రీశ్రీగానే మిగిలి పోవడం విచారకరం.

**జై జవాన్ ; జై కిసాన్ నినాదమిచ్చిన భారత రత్న:**

"జై జవాన్ ; జై కిసాన్" అనబడే అత్యంత శక్తివంతమైన, అవసరమైన నిత్య నినాదాన్ని ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి దేశాభివృద్ధిలో రైతులు, సైనికుల పాత్రను నొక్కివక్కానించారు. అపరిమిత అంకితభావం, నైతిక ప్రవర్తన, నీతివంతమైన పాలన, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రధాని పదవి ఇన్నప్పటికీ అత్యంత సరసమైన జీవన విధానాన్ని కొనసాగించడం, దేశ భద్రతపై పట్టు సాధించి భరతమాత ముద్దు బిడ్డగా చరిత్రలో నిలిచారు. 1965లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో శాస్త్రి చూపిన తెగువ, భారత్‌ను యుద్ధంలో విజేతగా నిలిపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రధానిగా శాస్త్రి ప్రతిభగల పాలన విధానాలు దేశానికి రాజకీయ, ఆర్థిక పునాదులను పటిష్ట పరిచారు.

**శాస్త్రీ బిరుదాంకితుడు:**

యూపీ, ముగల్‌సరాయ్ నగరంలోని ఒక సాధారణ కుటుంబంలో 02 అక్టోబర్ 1904న జన్మించిన లాల్ బహదూర్ కాశీ విద్యాపీఠ్ ప్రాంగణంలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొంటూ మహాత్మా గాంధీతో దగ్గర అయ్యారు. చదువుకున్న సమయంలోనే లాల్ బహదూర్ చూపిన ప్రతిభను మెచ్చి "శాస్త్రి" అనే మేధావిగా బిరుదును పొందారు. స్వతంత్ర భారత ప్రభుత్వంలో రైల్వే/విదేశాంగ/హోమ్ లాంటి మంత్రి పదవులను నిర్వహించి తన పాలనాదక్షతను రుచి చూపి 2వ ప్రధాన మంత్రిగా 1964-66 మధ్య సేవలు అందిస్తూ అకాల మరణం చెందారు. శాస్త్రీ గారి అకాల, అనుమానాస్పద మరణం నాటి దేశానికి తీరని వేదనను మిగిల్చింది.

అజాతశత్రువు, అలుపెరుగని సేవకుడు, నీతి నిజాయితీకి మారుపేరు, నిత్య కృషీవలుడు, ఆలోచనపరమైన ముందు చూపు, ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దేశ భక్తిపరుడి 59వ వర్ధంతి సందర్భంగా శాస్త్రి గారి స్మారక "విజయ్ ఘాట్" సాక్షిగా హృదయపూర్వక నివాళులు అర్పిద్దాం. శాస్త్రి గారి సేవలకు గుర్తింపుగా మరణానంతరం 1966లో "భారత రత్న" పౌర పురస్కారం కూడా ఇవ్వడం సముచితంగా ఉన్నది. లాల్ బహదూర్ శాస్త్రీ జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలవాలని, దేశ పౌర సమాజానికి దారి దీపం కావాలని కోరుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఆహారాన్ని శక్తిగా మార్చే హార్మోన్ ఇన్సులిన్

## మొదటిసారి చక్కెర వ్యాధి రోగులకు ఇన్సులిన్ని ఇచ్చిన దినం

**మధుమేహం, చక్కెర వ్యాధి...** డయాబెటిస్ అని కూడా అనబడే ఈ వ్యాధి, ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రిత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత. కణాలు మరియు కణజాలాలు శక్తిని ఎలా గ్రహిస్తాయో అలాగే కొవ్వులు, ప్రోటీన్ల విచ్ఛిన్నతను నియంత్రించే కీలకమైన హార్మోన్ ఇన్సులిన్. ఇన్సులిన్ అనేది క్లోమం యొక్క బీటా కణాల ద్వారా స్రవించే హార్మోన్, ఇది రక్తం నుండి గ్లూకోజ్‌ను శక్తి కోసం శరీర కణాలలోకి తరలించడానికి సహాయ పడుతుంది. 20 వ శతాబ్దం ఆరంభం నుండి, వైద్యులు ఇన్సులిన్‌ను వేరుచేసి ఇంజెక్షన్ రూపంలో అందించ గలిగారు. దీనిని డయాబెటిస్‌కు విజయ వంతంగా చికిత్స చేయడానికి ఉపయోగించ వచ్చని కనుగొన్నారు. అప్పటి నుండి, డయాబెటిస్ ఉన్నవారి వివిధ అవసరాలను తీర్చడానికి అనేక రకాల ఇన్సులిన్లను అభివృద్ధి చేశారు.

జనవరి 11, 1922న , టొరంటో జనరల్ హాస్పిటల్‌లో చనిపోతున్న 14 ఏళ్ల డయాబెటిస్ రోగి లియోనార్డ్ థంప్సన్‌కు మొదటి సారి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇచ్చారు.

వేదకాలంలో మధుమేహ ప్రస్తావన ఉంది. ఆ కాలంలో మధుమేహాన్ని అశ్రవ అనే పేరుతో గుర్తించారు. ఈ వ్యాధి ఎలా వస్తుంది వ్యాధి లక్షణాలు ఏమిటి అని చరక సంహిత , శుశ్రవసంహిత , నాగబట్ట గ్రంధాలలో వర్ణించ బడింది. క్రీస్తుశకానికి వెయ్యి సంవత్సరాల క్రిందట ఈ వ్యాధి వర్ణన ఉంది. యజ్ఞాలలో సమయాలలో దేవతలకు సమర్పించబడే హవిస్సును భుజించడం వలన ఈవ్యాధి వచ్చినట్లు వర్ణించ బడింది. దక్షప్రజాపతి చేసిన యజ్ఞంలో హవిస్సు భుజించడం వలన ఈ వ్యాధి వచ్చినట్లు ప్రస్తావన ఉంది. క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో అష్టాంగ హృదయ అనే గ్రంధంలో మధుమేహం అనే పదం వాడబడింది. తేనెను మధువు అని అంటారు కనుక ఈ వ్యాధిగ్రస్థుల మూత్రం తేనెరంగు ఉంటుందని దీనికి ఈ పేరు వచ్చిందని భావన. 1400 సంవత్సరాల క్రితమే ఈ వ్యాధికి పథ్యం, ఔషధం, వ్యాయామంతో క్రమపరచ వచ్చని పేర్కొన్నారు. దాదాపు ఇప్పటికీ అనుసరిస్తున్న విధానం అదే కావడం గమనార్హం.

మధుమేహంలక్షణాలలో సాంప్రదాయిక త్రయంగా అతిగా మూత్రం రావడం, దాహం వేయడం, అతిగా ఆకలి వేయడం అను వాటిని చెప్పుతారు.

వంశపారంపర్యంగా మధుమేహం వచ్చే అవకాశం ఉంది. శారీరక శ్రమ పూర్తిగా లోపించడం, గంటల తరబడి కూర్చొని ఉండటం, పోషకపదార్థాలు సరిగా లేని ఆహారం, వేపుడు కూరలు, అధికంగా కొవ్వు ఉండే పదార్థాలు, మాంసాహారం, బేకరీ పదార్థాలు, నిల్వ ఉండే పచ్చళ్లు, తీపి పదార్థాలు, కొన్ని రకాల మందుల దుష్ఫరిణామాలు ఈ వ్యాధికి కారణం. అతిగా పాలుత్రాగడం, పాల ఉత్పత్తులు భుజించడం, అతిగా చక్కెర ఉపయోగించడం, చక్కెర రసాలు త్రాగడం, క్రొత్తగా పండిన ధాన్యాలను వంటలలో వాడడం, తాజాగా చేసిన సురను (మధువును) సేవించడం, అతిగా నిద్ర పోవడం, శరీర శ్రమ కావలసి నంత చేయక పోవడం, మానసిక ఆందోళన, భారీ కాయం, అహారపు అలవాట్లు, ముందుగా తిన్నది జీర్ణంకాక ముందే తిరిగి భుజించడం, ఆకలి లేకున్నా ఆహారం తీసుకోవడం, అతిగా ఆహారం తీసుకోవడం లాంటి కారణాలతో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రధానంగా తీపి పదార్థాలు, ఐస్‌క్రీములు మానుకోవాలి. రోజు మామూలుగా తీసుకునే ఆహార పదార్థాల




మోతాదును, నూనె పదార్థాలు కూడా బాగా తగ్గించాలి. పాదరక్షలు లేకుండా నడవ కూడదు. పొగతాగడం పూర్తిగా మానుకోవాలి. మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవాలి. కొలెస్ట్రాల్ అధికంగా ఉండే కొవ్వు ఉన్న మాంసం, గుడ్లు తినడం మానుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. తద్వారా శరీరం బరువు పెరగకుండా చూసుకోవాలి.

భోజనానికి అరగంట ముందు మాత్రలు వేసుకోవాలి. ప్రతి రోజూ ఒక నిర్ణీత సమయంలోనే భోజనం చేయాలి. ఇన్సులిన్ వేసుకోవడంలోనూ కాల నియమాన్ని పాటించాలి. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు, అలాగే కళ్లు, కిడ్నీ పరీక్షలు కూడా డాక్టర్ సలహా మేరకు చేయించుకోవాలి. గుండె నొప్పి ఉన్నా లేకపోయినా ప్రతి ఏటా ఇసిజి, ట్రెడ్‌మిల్ పరీక్షలు చేయించుకోవడం అవసరం.

ఇన్సలిన్...మధుమేహం 10 ఏళ్ల కంటే మించి ఉన్నా, వయసు 65 ఏళ్ల కన్నా ఎక్కువగా ఉన్నా, రక్తంలో గ్లూకోజు పరగడుపున 250 కంటే ఎక్కువ, తిన్న తర్వాత రెండు గంటలకు 500 కంటే ఎక్కువ, హెచ్‌బీఏ1సీ 10 కంటే ఎక్కువ, ట్రైగ్లిజరైడ్లు 600 కంటే ఎక్కువ ఉన్నవాళ్లు ఇన్సులిన్ తీసుకోవటం మేలు.

మధుమేహం (షుగర్ వ్యాధి) వ్యాధి నియంత్రణకోసం కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజు నవంబరు 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించ బడుతుంది.

రక్తంలో చక్కెర మరియు శక్తి శోషణను నియంత్రించడానికి ఇన్సులిన్ ఒక ముఖ్యమైన హార్మోన్. ఇన్సులిన్ సమతుల్యత రక్తంలో చక్కెర మరియు శరీరంలోని అనేక ప్రక్రియలను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ అనేది జీర్ణ రసాలను తయారు చేసే క్లోమము (ప్యాంక్రియాస్) గ్రంథి చేత సృష్టించబడిన హార్మోన్. ఇది రక్త ప్రవాహంలో గ్లూకోజ్ మొత్తాన్ని ఏ క్షణంలోనైనా నియంత్రిస్తుంది. ఇది కాలేయం, కొవ్వు మరియు కండరాలలో గ్లూకోజ్ నిల్వ చేయడానికి కూడా సహాయ పడుతుంది. శరీరం యొక్క కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్ల జీవక్రియను నియంత్రిస్తుంది. సరైన ఇన్సులిన్ పనితీరు లేకుండా, శరీరం, కండరాలలో లేదా కాలేయంలో గ్లూకోజ్‌ను నిల్వ చేయదు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

# అన్నపూర్ణమ్మ నీకు ఎంత కష్టం!

## 10 నెలలుగా గదిలోనే నరకయాతన



**కోదాడ,జనవరి10(నినాదం):**
నవ మాసాలు మోసి అల్లారుముద్దుగా పెంచి ఉన్న ఆస్తిని తెగ నమ్మి రెండంతస్తుల భవనం నిర్మించి కొడుకుకు కట్టబెడితే కన్న పేగు బంధాన్ని మరచి కన్నతల్లిని తన కుమారుడి భార్య కొడుకు కోడలు చిత్రహింసలు పాలు చేసిన అమానవీయ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది.. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గుంటూరు జిల్లా సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన ముక్కన శ్రీనివాసరెడ్డి గత పది సంవత్సరాల క్రితం కోదాడలో స్థిరపడి ఖమ్మం జిల్లా ముదిగొండలో గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు.. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఆయన తండ్రి తల్లి అన్నపూర్ణమ్మ తమ సొంత గ్రామంలోని ఆస్తులను అమ్మి రెండు కోట్ల రూపాయలతో కోదాడలోక డుపుతీపితో కొడుకు శ్రీనివాసరెడ్డికి రెండు అంతస్తుల భవనం నిర్మించి ఇచ్చారు... అయితే రెండు సంవత్సరాల క్రితం భర్త కన్ను కన్నుమూయడంతో అన్నపూర్ణమ్మ కొడుకు దగ్గరే జీవనం సాగిస్తుంది.. ఈ పరిణామం లో తన కుటుంబానికి తల్లి అన్నపూర్ణమ్మ చేతబడి చేయించిందని భార్యా కొడుకు కోడలు భూత వైద్యుని పిలిచి పూజలు చేయిస్తున్నారు .. అన్నపూర్ణమే చేతబడి చేయించిందని శ్రీనివాసరెడ్డి భార్య కొడుకు కోడలు పది నెలల నుంచి ముసలమ్మను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారు.. దీంతోపాటు ప్రతిరోజు కిటికీ నుంచి అన్నం పెట్టేవారు.... ఈ పరిస్థితిలో శనివారం సదరు ఇంటి గది కిటికీ నుంచి కేకలు వినపడడం స్థానికులు గమనించారు.. తీరా వెళ్లి చూడగా అన్నపూర్ణమ్మ ఆవేదనతో ప్రతిరోజు కోడలు మనవడు మనవరాలు నరకయాతన చూపిస్తున్నారని చిత్రహింసలు పెడుతున్నారని రక్షించండి అని వేడుకుంది.. ఇది గమనించిన ఆమె కోడలు మనవడు మనవరాలు. తమ ఇంట్లోకి రావడానికి వీలులేదని అడ్డుపడడంతో స్థానికులకు వారితో కొద్దిసేపు వాదన పెట్టుకోవడంతో చేసేది లేక స్థానికులు పోలీసులకు ఫోన్ చేశారు.. . శ్రీనివాసరెడ్డి ఆయన కొడుకు కోడలు భార్యపై పట్టణ పోలీసులుకేసు నమోదు చేశారు.. కాగా గత పది నెలల నుండి చేతబడిన పంతో తనను కోడలు మనవడు మనవరాలు చిత్రహింసలు పెడుతున్నారని తనకునెల వారి వచ్చే 38 వేల పెన్షన్ వాళ్లే తీసుకుంటున్నారని విలేకరుల ఎదుట అన్నపూర్ణమ్మ కన్నీటి పర్యంతరమైంది.. వారి నుండి తనను కాపాడాలని వేడుకోవడం స్థానికులను కంటతడి పెట్టించింది.

# దీర్ఘకాలిక రోగాలను ఆయుర్వేదం వైద్యంతో దూరం

**చింతపల్లి, జనవరి 10 (నినాదం):**
దీర్ఘకాలిక రోగాలను ఆయుర్వేద వైద్యంతో నయం చేయవచ్చని డాక్టర్ ఇందిరా తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణలో ప్రతి మాసంలో మొదటి గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు తడకమళ్ల శ్రీనివాస్, వైద్య సిబ్బంది రాములు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని అడవి అందాలతో పర్యాటకులకు స్వాగతం

### ఆరోగ్యవంతమైన పర్యటనలకు కేంద్ర బిందువుగా ములుగు జిల్లా



- మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్లాస్టిక్ రహిత మేడారం వనదేవతల జాతరగా జరుపుకోవాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు)(నినాదం):**
పచ్చటి అడవి అందాలతో ములుగు జిల్లా పర్యాటకులకు స్వాగతం పలుకుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం పరిధిలోని జలగలంచ వాగు ప్రాంతంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చని అడవి అందాల వ్యూపాయింట్ ను ఆమె ప్రారంభించారు. పర్యాటకులు ఎక్కడికో వెళ్ళి పర్యటించి పట్టణ ప్రాంతాల్లో కలుషిత వాతావరణంలో గడిపే బదులు, ములుగు జిల్లా పచ్చని అడవి అందాల పర్యాటక ప్రదేశంలో కుటుంబ సమేతంగా సరదాగా గడుపుతూ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుకుంటూ ఆరోగ్యవంతమైన పర్యటనలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా మారిందన్నారు. ములుగు జిల్లాలో బొగత జలపాతం ఎంతోమంది పర్యాటకులను ఆకర్షిస్తూ చాలా ప్రాంతాల ప్రజలు వస్తు వెళుతున్నారు. గత సంవ త్సరం పస్రా తాడ్వాయి మధ్యలో జలగలంచ వాగు వద్ద బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ప్రారంభించామని, ఇటీవలే తాడ్వాయి హట్స్ వద్ద సఫారీ కూడా అడవి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అదే విధంగా ఈ రోజు జలగలంచ వద్ద అడవి అందాలు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఊటీ, కొడైకెనాల్ లాంటి పర్యాటక ప్రాంతాలకు దీటుగా మన అడవి అందాలు ఉంటాయని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారు, సరదా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో సరదాగా గడపడానికి ములుగు జిల్లా ప్రకృతి అందాల తరపున రాష్ట్ర మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, డి ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

వన దేవతల సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ



నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి ఆమె దర్శించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క ఆలయ ప్రాంగణ అభివృద్ధి పను లను, ఫ్లోరింగ్ పనులను, క్యూ లైన్ షెడ్స్ నిర్మాణాలను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. సెలవు దినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి ఇబ్బం దులు లేకుండా దర్శనం కలిగే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం చేయడం జరుగుతుందని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులతో ఆకర్షవంతగా కనిపించడం కోసం నూతన ఆధునిక విద్యుత్ దీపాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ పూజారులు, గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ రహిత మేడారం వనదేవత జాతర జరుపుకోవాలే**

ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో




రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలను జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి అనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి, వేడి ఆహారం తీసుకోవద్దన్నారు. దానివల్ల జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి, భూమి నీరు ను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ , ఏ.ఎస్.ఆర్ సేవా స్వ చ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్,రవికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కెట్

### ఐటెల్ నుంచి బడ్జెట్ స్మార్ట్ ఫోన్ జినో 20 మ్యాక్స్ విడుదల..




హాంకాంగ్ కు చెందిన ఐటెల్ సంస్థ ఇండియాలో బడ్జెట్ స్మార్ట్ ఫోన్లను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సంస్థ నుంచి ఐటెల్ జీనో 20 మ్యాక్స్ పేరుతో 4జీ బడ్జెట్ స్మార్ట్ ఫోన్ ను లాంఛ్ చేసింది. తక్కువ ధరలో ఒక స్మార్ట్ ఫోన్ కావాలనుకునేవారికి ఇది బాగా సరిపోతుంది. ఇది ఎంట్రీ లెవెల్ స్మార్ట్ ఫోన్. ఐటెల్ జీనో 20 మ్యాక్స్ ఫీచర్లు.. 6.6 అంగుళాల హెచ్డీ+ఐపీఎస్ డిస్ ప్లే, 90 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 3జీబీ+64జీబీ, 4జీబీ+64జీబీ, ఎక్స్ పాండబుల్ అప్ టు 8జీబీ ర్యామ్, యునిసాక్ టీ7,100 చిప్ సెట్ 13 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 15 వాట్స్ ఛార్జింగ్ సపోర్ట్, 10 వాట్స్ ఛార్జర్ ఇన్ బాక్స్, డైనమిక్ బార్, ఐపీ 54 రేటింగ్, ఎంఐఎల్–ఎస్టీడీ 810 హెచ్ మిలిటరీ గ్రేడ్ డ్యురబిలిటీ, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్, ఫేస్ అన్ లాక్ ఫీచర్, డీటీఎస్ సౌండ్ వంటి ఫీచర్లున్నాయి. అరోరా బ్లూ, స్పేస్ టైటానియం, స్టార్లిట్ బ్లాక్ ధరల్లో లభిస్తుంది. వీటి ధరలు రూ.5,799, రూ.6,169.

# సంక్రాంతికి ఊరెళ్లే వారూ అప్రమత్తంగా ఉండండి

### జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి సూచన



**వనపర్తి ప్రతినిధి, జనవరి 10(నినాదం):**
సంక్రాంతికి ఊరు వెళ్ళే వారూ అప్రమత్తంగా ఉండాలని, పండగ సెలవులే దొంగలకు అవకాశమని ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండటంతో చాలా మంది కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. పండుగల సమయంలో చోరీలు, ఆస్తి నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రివేళల్లో గస్తీ పెంచామని తెలిపారు. అయితే పోలీసుల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత కూడా అత్యంత కీలకమని ఎస్పీ స్పష్టం చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలపాలని, మీరు ఇంట్లో లేని సమయంలో ఇల్లు గమనించేందుకు నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని కోరాలని పేర్కొన్నారు. కాలనీలు, ఇళ్లు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో వదిలివేయరాదని, వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని, రోడ్లపై నిలుపరాదని చెప్పారు. బీరువా తాళాలను ఇంట్లో వదిలి వెళ్లకుండా వెంట తీసుకెళ్లాలని, ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైటు వెలిగేలా ఉంచాలని సూచించారు.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చేలా చూడాలని, టైమర్ లైట్లు, మోషన్ సెన్సర్ లైట్ల వినియోగం చాలా ఉపయుక్తమని అన్నారు.చెత్త, న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు ఇంటి ముందు పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన ఆభరణాలు, నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని, బ్యాగుల్లో నగలు, డబ్బు తీసుకెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.డోర్‌లకు సెంట్రల్ లాకింగ్, హై సెక్యూరిటీ లాక్స్ వాడాలని, సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలని, డీవీఆర్ ని రహస్య ప్రదేశంలో ఉంచాలని, హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా మొబైల్ నుంచే ఇంటిని లైవ్‌గా చూడవచ్చని, సొంత ఇళ్లకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వంద్వ భద్రత ఇస్తుందని చెప్పారు. పాత తాళాలు, బలహీన గ్రిల్స్ ఉన్న ఇళ్లు దొంగల లక్ష్యం అవుతాయని కాబట్టి అందరూ అప్రమత్తం కావాలని వివరించారు.కాలనీల్లో గస్తీకి ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సోషల్ మీడియాలో మీ ప్రయాణ సమాచారాన్ని ముందుగా షేర్ చేయరాదని ఎస్పీ సూచించారు. కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసి వాచ్‌మెన్, సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని కోరారు.అత్యవసర సమాచారం కోసం డయల్ 100 లేదా వనపర్తి పోలీస్ వాట్సాప్ నెంబర్ 6303923200 ను సంప్రదించాలని ఎస్పీ సునీతా రెడ్డి ప్రజలను కోరారు

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

### శ్రీవాణి అధినేతలు సుష్మ శశాంక - శ్రీవాణి కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం):**
సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి పండగ అని శ్రీవాణి అధినేతలు సుష్మ శశాంకలు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో సం క్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. విద్యార్థులు వివిధ రంగులతో ఆకర్ష ణీయమైన ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ రేకు లపల్లి సుష్మ చేతుల మీదుగా భోగి మంటలను ప్రారంభించారు.ఈ సందర్భంగా భోగిమంటల చు ట్టూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం రేకులపల్లి సుష్మ మాట్లా డు తూ, ఈ పండుగ సందర్భంగా మనం రైతులను గౌరవించుకోవాలని అన్నారు.అదేవిధంగా విద్యా ర్థులకు ప్రతి సంవత్స రం మా కళాశాలలో విద్యా ర్థులకు సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని తెలుపుతూ తల్లిదండ్రులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి భోగి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ ,బాల సాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 10 (నినాదం):**
క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు, ఉన్నత విద్యతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని, జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆట ఆడి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్, కార్యకర్తలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తుంది

– వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
–మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్

**మహబూబాబాద్ జనవరి 10(నినాదం):**
శనివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్వం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం (వీబీజీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది.మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్మించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు, శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, అలీం, విజయ లక్ష్మి , చంద్ర కళ, నజీర్, జియా, ఖాజా, జావీద్, జమీల్, దోలి సాయికిరణ్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాడవాడల మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 10 (నినాదం):** ఓల్డ్ ఆల్వాల్‌లో మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శ్రీ లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఐ జి స్టాచ్యూ వద్ద శ్రీ గురుదత్త పూజ స్టోర్ సాయిరాం గౌడ్ షాపు వద్ద వైభవంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మి కాంత్ రెడ్డి, ముఖ్య అతిథులుగా అతిథులుగా సివిల్ యాదగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నారాయణ, రవి మధుకర్, లావణ్య, సుకన్య, నిర్మల, దేవమ్మ ,రమ నవీన్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సంఖ్యలో పాల్గొని హనుమంతరావు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్పీకర్ అందుబాటులో ఉండరు



**వికారాబాద్, జనవరి 10(నినాదం):** తెలంగాణ శాసన శభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 15 వరకు అధికారికంగా అందుబాటులో ఉండరని వికారాబాద్ క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అన్యదాభావించకూడదని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ఆయా పనులకోసం ప్రజలెవ్వరు కార్యాలయానికి రాకూడదని తెలిపారు.

## ఆశ వర్కర్లతో కార్పొరేటర్ చాయ్ పే చర్చ కార్యక్రమం



**అల్వాల్, జనవరి 10 (నినాదం):** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తన కార్యాలయంలో చాయ్ పే చర్చ కార్యక్రమము నిర్వహించారు. అల్వాల్ మండలము ఆశా వర్కర్లతో తేనేటి విందు ఏర్పాటుచేసి వారికి ఉన్న సమస్యలపై చర్చించారు. ఆశ వర్కర్లు పలు సమస్యలపై విన్నవించారు .ముఖ్యంగా సెంటర్స్ కూడా లేని ప్రదేశాలు ఉన్నాయని కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేక సరైన వసతులు లేవని, మూత్ర శాలలు కూడా లేవని వెల్లడించారు. బుధవారం శనివారం గర్భిణులకు కానీ పిల్లలకు గాని వ్యాక్సిన్స్ వేయడానికి సరైన వసతులు లేవని పేర్కొన్నారు .వారికి కావలసిన సదుపాయాల కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పై అధికారుల కు విన్నవించే ప్రయత్నం చేస్తానని, ఆమె హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జ్యోతి, కోమలత ,చంద్రిక, భాగ్య, ప్రమీల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 10 ( నినాదం) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోదండం ధర్మారెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదాసు లక్ష్మనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్(హమాలీ శీనన్న), కుంటి కృష్ణ, శ్రీనివాసరెడ్డి, వాసుదేవ గౌడ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# తూమార్ చెరువును పరిరక్షిస్తాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి లోని తూమార్ చెరువు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం ప్రజాప్రతి నిధులు అధికారులతో కలిసి పరిశీలించారు. అలుగు పూడ్చివేత, చెరువు అన్యాక్రాంతంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే తూమార్ చెరువును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ కొందరు వ్యక్తులు చెరువు తూమును పూడ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేయడంతోపాటు చెరువులో మట్టిని పోసి చెరువు కబ్జాకు యత్నిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టి పరిరక్షంచేందుకు కృషి చేస్తామన్నారు. స్థానికంగా ఉన్న దోభీఘాట్ లో గదులు నిర్మించాలని కోరగా చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నాయకులు సత్యనారాయణ, దుర్గా అశోక్, చింతల దేవేందర్ యాదవ్, డప్పు కిరణ్, పోశెట్టి అశోక్, గరిశే సతీష్, చింతల నరసింహా, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 10 (నినాదం):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, లక్ష్మి కాంత్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్,స్త్రఅజ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి వినోద్ యాదవ్ సయ్యద్ యూసుఫ్ బాయ్ ఫరీద్ సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, శ్రీరామ్, బాబు సత్యనారాయణ సంపత్ రావు, పిట్టల నాగరాజు,ఆశా, రోజా రమణి, పుష్పాలత, శారద, ఇందిరా ప్రియదర్శిని,చిత్ర గోకుల్, ఇస్తారీ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తోడు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం):** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ సాయి బృందావనం ఎస్టేట్స్ కాలనీ నందు గల ఆచార్య కుంట లేక్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులతోనే జీవ మనుగడ సాధ్యమని, మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు సమీప కాలనీ వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందజేయవచ్చన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించడమే మా ప్రథమ కర్తవ్యమని అన్నారు. చెరువు ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమోహన్, ఏఈ ప్రవీణ్, సాయి బృందావనం ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత,రాఘవేంద్రరావు, రవి కిరణ్,జ్యోతి నర్సింహా రెడ్డి, కోలన్ మీనా సునీల్ రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, మల్లేష్,ముత్యాలు, జస్వంత్, ప్రవీణ్, బొబ్బ శ్రీనివాస్,విద్య సాగర్, సలీం, స్వామి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో యూనియన్లు ఐక్యమత్యానికి చిహ్నాలు

### ఎస్ఎల్ ఎన్ఎస్ కాలనీ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి



**జవహర్‌నగర్, జనవరి 10 (నినాదం):** యూనియన్లు ఐక్యమత్యానికి చిహ్నాలని ఐక్యమత్యమే మహాబలమని ఐక్యమత్యంతో ఏదైనా మంచి పని సాధించవచ్చునని శ్రీ లక్ష్మనరసింహస్వామి కాలనీ ఫేస్ వన్ అధ్యక్షులు శ్రీకాంత్ చారి తెలిపారు. శ్రీ లక్ష్మనరసింహస్వామి కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఐక్యమత్యం ఆటో యూనియను ను నూతనంగా శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి మాట్లాడుతూ కాలనీవాసుల భద్రత సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఐక్యమత్యం ఆటో యూనియన్ ప్రారంభించామని ఈ యూనియన్ ద్వారా ఆటో కార్మికుల భద్రతతో పాటు స్వయం ఉపాధి కింద ఆటోలు నడపడం స్వాభిమానానికి తద్వారా స్వయం ఉపాధికి ఐక్యమత్యానికి చిహ్నాలని పేర్కొన్నారు. ఇంగ్లీషులో సామెత చెప్పినట్టు డిగ్నిటీ ఆఫ్ లేబర్ కు చిహ్నంగా శ్రమ జీవనంగా అది శ్రామిక శక్తికి నిదర్శనం గా నిలుస్తుంది అన్నారు. లక్ష్మి నరసింహస్వామి కాలనీ నుండి రవాణా కోసం ఆటో యూనియన్ గుర్తుగా స్టిక్కర్ ఉన్న ఆటోలలో ప్రయాణించాలని తద్వారా భద్రతతో పాటు జవాబు దారితనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మనారాయణ పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు ఐక్యమత్యం ఆటో యూనియన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మకర రవి ,ఆటో యూనియన్ అధ్యక్షుడు కృపవరం ,వర్కింగ్ ప్రెసిడెంట్ రంగుల హరికృష్ణ, ఉపాధ్యక్షులు రంగుల శంకర్, కొండ్రాతి నరేష్, సంతోష్ కుమార్, రఘు, నగేష్, సుజాత, జ్యోతి, చంద్రయ్య, సతీష్ యాదవ్ బసవరాజ్, వెంకటేష్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ డిసీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన



**కాప్రా, జనవరి 10 ( నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని డిసి కాలని లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. డిసి కాలనీలో భూగర్భ డ్రైనేజీ మరియు కొత్త సిసి రోడ్లు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని దశలవారీగా పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం):** గాజులరామారం సర్కిల్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి కంటెస్టెడ్ కార్పొరేటర్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ అధినేత సొంటి రెడ్డి పున్నారెడ్డి, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 'టీవీఆర్'లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





### రంగవల్లికలు, సాంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం):** జనవరి 10 శనివారం టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. టివిఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్ పాఠశాలలకు చెందిన నర్సరీ నుండి ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల వేషధారణ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వెంకటేశ్వర స్వామి, పద్మావతి, లక్ష్మీదేవి, హరిదాసు, గంగిరెద్దుల వేషధారణ, గంగిరెద్దులను ఆడించే బసవన్నలు, వివిధ రకాల వేషధారణతో చిన్నారులకు భోగి పండ్లు పోసి టీచర్లు ఆశీర్వదించారు. పాఠశాలల్లో సంక్రాంతి పండుగ ప్రతిబింబించేలా వాతావరణం నెలకొన్నది. రంగవల్లి కార్యక్రమంలో అమ్మా యిలు, అమ్మాయిలను మించి అబ్బాయిలు వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులలో విచ్చేసి సందడి చేశారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, కరస్పాండెంట్ టి అరుణకుమారి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, డైరెక్టర్ లక్ష్మి పూర్ణిమ విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు కొత్త రక్తం ఎక్కించండి

### పురపాలక ఎన్నికల్లో అమలు చేయండి



**వికారాబాద్, జనవరి 10 (నినాదం ):** రాజకీయాలంటే అబ్బాసోత్తులాగ తరాతరాలుగా వెళ్ళునుకు పోయినా పద్ధతికి త్వరలో జరగనున్న పురపాలక ఎన్నికల్లో రాజకీయాలకు కొత్త రక్తం ఎక్కించాల్సిన అవశ్యకత ఉందని మేధావులు నొక్కి వాక్కాడిస్తున్నారు. కొందరి చేతుల్లోనే అధికార బద లాయింపు జరుగుతోందని ఎన్నికల వాటం తెలిసిన వారే రాజకీయాలను శాశిస్తున్నారని ఇది నవనాగరికతకు గొడ్డలి పెట్టుగా భావించి మార్పు తీసుకురావాల్సిన భాధ్యత నేటి విద్యావంతులపై ఉన్నది. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లా కేంద్రం వికారాబాద్ లో 2011 జనాభా గణన ప్రకారం 63,649, కాగా ఈ మున్సిపాలిటీలో 34 వార్డులు ఉన్నాయి. పురుషులు ఓట్లు 28,751, మహిళల ఓట్లు 29,339, మొత్తం 58,117 ఓట్లు ఉన్నాయి. తాండూర్ మొత్తం జనాభా 71,008 మున్సిపాలిటీలో 36 వార్డులు పురుషుల ఓట్లు 37,547, మహిళల ఓట్లు 39,558, మొత్తం ఓట్లు 77,110, ఓట్లు ఉన్నాయి. పరిగిలో మొత్తం జనాభా 18,241, వార్డులు 18, పురుషులు ఓట్లు 13,822, మహిళల ఓట్లు 13,792, మొత్తం ఓట్లు 27,614, కొడంగల్ లో మొత్తం జనాభా 14,294, వార్డులు 12, పురుషుల ఓట్లు 5,661, మహిళల ఓట్లు 6,007, మొత్తం 11,688 ఓట్లు ఉన్నాయి. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీలు ఉండేవి పరిపాలన సౌలభ్యం కోసం మరో రెండు మున్సిపాలిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మొత్తం నాలుగు నియోజకవర్గాలల్లో మున్సిపాలిటీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రజాస్వామ్యం లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఆయా రిజర్వేషన్లను అనుసరించి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంటుంది. అయితే రాజకీయం అంటే స్వంత జగిరులా పావులు కదుపుతూ అధికారాన్ని తమ కానుసైగాల్లో పెట్టుకోవడం పరిపాటిగా మారింది. అందుకు బలమైన కారణం విద్యావంతుల్లో ఎన్నికల పట్ల నిబ్బద్ధత పాటించకపోవడంతో అధికారం సరైన విద్యావంతులకు దక్కటం లేదు. ఓటర్లను ప్రభావితం చేస్తున్న మాయలో అవగాహన ఉన్న విద్యావంతులు కూడా ఉండటం విద్దూరం. ఎన్నిక ఏదైనా అది ప్రజాసామ్య బద్ధంగా జరుగుతుందా అనే విషయాని విద్యావంతులు కొందరు ప్రక్కన పెట్టి నిరక్ష్యరాస్యులతో కలిసి తప్పుడు నిర్ణయం తీసుకోవడంతో అధికారం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటోంది. ఈ నేపథ్యంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయాలకు కొత్త రక్తం ఎక్కించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మార్పు విద్యావంతుల నుండే ప్రారంభం కావాలి. ఇక్కడ రాజకీయాలను అనాదిగా శాసిస్తున్న వారి చెర నుండి శ్వచ్ఛమైన పాలనకోసం విడిపించాల్సిన అవసరం ఉన్నది. ఓటర్లను జాగృతం చేయాల్సిన వారు మొద్దు నిద్రలో ఉండటంతో జరిగే నష్టం ఎప్పటిలాగే జరుగుతూనే ఉంది. ఎన్నికల సమయంలో తీసుకునే తప్పుడు నిర్ణయాన్ని ఎన్నిక ఆడా విడి ముగిశాక చేసిన పొరపాటుకు పాచ్చతాపం పడటం రివాజుగా మారింది. ఇప్పటికైనా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం మానేయ్యాలి. ముందు జాగ్రత్తతోనే నిజమైన సేవాభావం ఉన్న నాయకులను ఎన్నుకోవాలి. అందుకోసం ప్రతి విద్యావంతుడు కృషి చేయాలి. ఈ సారి రాజకీయాల్లో కొత్తదనం సంతరించుకుని మార్పు జరగాలని నిస్వార్థ సేవలు అందించే నాయకులకు పట్టం కట్టాలని కోరుకుందాం.

# హైవే రోడ్డును చదును చేసిన అధికారులు



**రాజేంద్రనగర్ జనవరి 10 (నినాదం) :** జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్: రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ బీటీ రోడ్ ప్యాచ్ వర్క్స్ పూర్తి చేసింది. ఆల్ కాలనీస్ ఫెడరేషన్, స్థానికుల సమస్యలకు ప్రతిస్పందనగా, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ శనివారం బండ్లగూడ జాగీర్ ప్రధాన రహదారి బీటీ రోడ్ ప్యాచ్ వర్క్స్ పూర్తి చేసింది. సన్‌సిటీలో బ్రౌన్ బేకర్స్, బాలాజీ స్వీట్ షాప్, టిప్పు ఖాన్ బ్రిడ్జ్, బండ్లగూడ జాగీర్ క్రాస్ రోడ్స్ తదితర ప్రాంతాల్లో పనులు జరిగాయి. ఈ సందర్భంగా ఏ సి ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్ఎల్ఏ ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగానే, వెంటనే ఆర్ అండ్ బీ అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి త్వరిత చర్యలు తీసుకోమని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీఎఫ్ సభ్యులు నరేందర్ బాబు, వినయ్ రెడ్డి, నదీమ్ పద్మనాభన్, విజయ్ పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళల ముగ్గుల పోటీలు



**కీసర, జనవరి 10 (నినాదం) :** కీసర, నాగారం డివిజన్, రాంపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ సంబరాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన మహిళా మణులకు నగదు బహుమతులు, చీరలు బహుమతులుగా అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు చీరలు బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపల్లి ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ హోమ్స్ కల్చరల్ అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, నాగారం మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి, పెంటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మణికొండ సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్ జనవరి 10 (నినాదం) :** మణికొండ సాగర సంగం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శనివారం సగర సంగం క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని క్యాలెండర్ ప్రతి ఇంటిలో ఉండాలని క్యాలెండర్ వలన పండుగలు మంచి చెడులు తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,తలారి మల్లేష్ ముదిరాజు , మణికొండమున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి , మణికొండ సాగర సంగం అధ్యక్షులు గుంటి మహాదేవ , దేవేందర్ , రాంపురం వెంకటేశ్వర, గుంటి వెంకటస్వామి ,మహిళా అధ్యక్షురాలు అస్కానీ సునీతనాగరాజు, ప్రధాన కార్యదర్శులు, గుంటి గోపాల్ సాగర్, వేముల కృష్ణ సాగర్, కోశాధికారులు పి కృష్ణయ్య సాగర్, అన్నెల్లి నాగేశ్వర , ఉపాధ్యక్షులు కందూరు అశోక్ సాగర్, ఆర్ నరసింహసాగర్, కార్యవర్గ సభ్యులు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



**రాజేంద్రనగర్, జనవరి 10 (నినాదం) :** అత్తాపూర్ గౌతమ్ మోడల్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించామని ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారన్నారు. సంక్రాంతి సంప్రదాయాలతో గంగి రెద్దుల విన్యాసం సంస్కృతిసంప్రదాయాలు పండుగలు విశిష్టతలను విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ సారంగం కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం మృతిచెం దగా శనివారం జమ్మికుంట లోని వారి నివాసానికి చేరుకొని ప్రారంభం కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్. సారంగం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించే తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని సారంగం మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న దేశినీకోటి పొనగంటి మల్లయ్య చంద్రగిరి శ్రీనివాస్ పూదరి శివకుమార్ గౌడ్ ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఎడిషన్ సీఎం కప్ టార్చ్ ర్యాలీ

### భారీగా పాల్గొన్న క్రీడాకారులు



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ జమ్మికుంట మండలానికి చేరు కుంది. పట్టణంలో టార్చ్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, రూరల్ టు గ్లోబల్, అనే నినాదంతో ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసే విధంగా కార్యక్రమం రూపొందించారని, ఇందులో విద్యార్థులు, యువత భాగం అవ్వాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, మంచి దేహదారుఢ్యాన్ని రూపొందించు కోవాలన్నారు. క్రీడల్లో రాణించి మన గ్రామానికి, మండలానికి, జిల్లాకి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పీరా సంఘం అధ్యక్షులు బాబు శ్రీనివాస్ ,కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత ,పిటి భగత్, వ్యాయామా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శబరిమల పయనమైన అయ్యప్ప భక్తులు



**వెల్గటూర్,జనవరి10(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప భక్తులు శనివారం మాల విరమణ కోసం శబరిమలకు తరలి వెళ్లారు.సుమారు గత 45 రోజులుగా అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు శనివారం స్థానిక హనుమాన్ ఆలయంలో శ్రీ పెండ్యాల బాలకృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని దీక్ష విరమణకు శబరిమల బయలుదేరారు.శబరిమల బయలుదేరిన భక్తులకు కుటుంబసభ్యులు,సన్నిహితులు శబరి దర్శనం పూర్తి చేసుకుని విజయవంతంగా శబరిమల యాత్ర పూర్తి చేయాలని ఆకాంక్షించారు.వెల్గటూర్ నుండి సుమారు ఇరవై మంది అయ్యప్ప దీక్షా పరులు శబరిమల యాత్రకు బయలుదేరారు.

## నమ్మకానికి నాణ్యతకు మరో పేరు మలబార్ గోల్డ్, డైమండ్స్

### మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్ నగల విభాగాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల తెలంగాణ చౌక్ వద్ద మలబార్ గోల్డ్ షో రూమ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నగల విభాగాన్ని మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శనివారం ప్రారంభించారు. ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ తెలంగాణలోని ముఖ్యమైన ప్రాంతీయ మార్కెట్లలో తమ లభ్యత, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంపై బ్రాండ్ యొక్క నిరంతర దృష్టిని పునరుద్ఘాటిస్తూ, తాజా, ఆధునీకరించిన రూపంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూమ్ ను పునః ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు..ఈ ప్రారంభోత్సవంలోఉత్తమ కొనుగోలు దారుడు రావికాంటి సంతోష్ కుమార్, సీనియర్ నాయకత్వ బృందంలో రిటైల్ ఆపరేషన్స్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) హెడ్ సిరాజ్ పి.కె. తెలంగాణ జోనల్ హెడ్ షానిబ్ కె, అసిస్టెంట్ షోరూమ్ హెడ్ ఫవాజ్ కబీర్, నిర్వహణ బృందంలోని ఇతర సభ్యులతో పాటు, విశిష్ట అతిథులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఫండస్ హైస్కూల్‌లో 37వ జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమం



**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** కాశ్మీర్ గడ్డ లోని ఫండస్ హై స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం 37వ జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి వెంకటరమణ, టూటౌన్ సిఐ సృజన్ రెడ్డి, మాజీ మేయర్ బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు, కరీంనగర డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అశోక్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ శ్రీదేవి-చంద్రమౌళి, ఫండస్ స్కూల్ యజమాన్యం పద్మజ-ప్రభాకర్ రెడ్డి,శశాంక్ రెడ్డి,సిబ్బంది,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు..హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో దాసరి రాజ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు,చేసిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దంపతులు.తదితరులు ఉన్నారు.

# పట్టణాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### నాయిని చెరువు అభివృద్ధికి నాంది పలికిన కేంద్ర మంత్రి బండి సంజయ్
### బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం) :** పట్టణాల అభివృద్ధి జరగాలంటే అది ఒక బీజేపీతోని సాధ్యమని ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ అభివృద్ధికై నాయిని చెరువు రిజర్వాయర్ కోసం అనేక ఉద్యమాలు చేసి అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మేడలు వంచి అభివృద్ధి సాధించడంలో బిజెపి పార్టీ మొదటి వరుసలో ఉందని అన్నారు. పట్టణంలోని నాయిని చెరువు 290 ఎకరాలు ఉన్నప్పటికీ, రిజర్వాయర్ పేరుతో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించి నాయిని చెరువు అభివృద్ధి కొరకు ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందని తెలిపారు. కానీ అభివృద్ధి విషయంలో ప్రభుత్వాలు మారిన ఫలితం కనబడలేదని కేవలం బిజెపితోనే అది సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. నాయిని చెరువు అభివృద్ధి కొరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో అభివృద్ధికి తొలి బీజం పడుతుందని అన్నారు. పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణ ఉండేలా పార్కు, వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, చెరువు లోపల బోటింగ్ తో పాటు ఆబాధి జమ్మికుంట , మాచినపల్లి, మోతుగూడెం తోపాటు పట్టణ ప్రజలకు వ్యవసాయలకు సమృద్ధిగా పంటలు పండించే విధంగా నీరు నిల్వ ఉండేలా తయారు చేసి అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతో బిజెపి పార్టీ పనిచేస్తుందని ఆకుల రాజేందర్ అన్నారు.అదే స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారితో నాయిని చెరువుని పర్యాటక కేంద్రంగా మారుస్తూ, బోటింగ్ (పడవలో ప్రయాణం చేసే విధంగా) ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

**ఐదేళ్ల అవినీతి అధ్యాయం.2**

# మున్సిపల్ కమిషనర్ల ఉద్దెర బాగోతం..!

### రూ 10 లక్షల వరకు ఎగనామం
### బిల్లులు చెల్లించకుండా చెక్కేసిన వైనం
### కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్న వ్యాపారులు




**జగిత్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం) :** ఎమ్మెల్యే పరివారం మున్సిపల్ అధికారులు కలిసి ప్రభుత్వ ఖజానాకు . గండి కొట్టడమే కాకుండ ప్రైవేట్ వ్యాపారుల నెత్తిన కుచ్చుటోపి పెట్టిన తీరు చర్చనీయాంశమైంది. మున్సిపల్ కమిషనర్లు కిందిస్థాయి సిబ్బంది. కలిసి జగిత్యాల పట్టణంలోని వ్యాపారుల వద్ద లక్షల్లో ఉద్దెర పెట్టి బదిలీపై వెళ్లిపోయారు. గత రెండు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించాలని మున్సిపల్ కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే దిక్కు దివానం లేదు. ఎమ్మెల్యే సంజయ్ కి విషయం తెలిసిన వ్యాపారులకు డబ్బులు ఇప్పించడానికి ముఖం సాటేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి.నెలకొంది. గత మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు బిల్లులు చెల్లిస్తామని వ్యాపారుల వద్ద మున్సిపల్ అవసరాల కోసం లక్షల్లో బాకీలు.పెట్టారు. బిల్లులు చెల్లించకుండా కమిషనర్ బదిలీపై వెళ్లిపోవడంతో కిందిస్థాయి అధికారులు చేతులెత్తేశారు. కొత్తగా వచ్చిన కమిషనర్ ను సంప్రదిస్తే పాత కమిషనర్ సంతకం పెడితేనే బిల్లులు ఇవ్వగలుగుతామని చల్లటి కబురు చెప్పారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ స్థానిక సంస్థల కలెక్టర్ రాజ గౌడ్ వద్దకు క్యూ కట్టారు. జగిత్యాల పట్టణం టవర్ సర్కిల్లో ఉన్న శ్రీనివాస బుక్ డిపో యజమాని జీడిగే భూమయ్య వద్ద మున్సిపల్ అధికారులు ఐదు లక్షల వరకు స్టేషనరీ తెప్పించుకున్నారు. . వీటికి సంబంధించిన బిల్లులను మంజూరు చేయకుండ దాటవేస్తూ వచ్చారు. ఉద్దెర ఇవ్వకపోతే నీ సంగతి చూస్తా అంటూ మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి బెదిరించినట్లు బుక్ స్టాల్ యజమాని చెప్తున్నారు. షాపుకు కు టౌన్ ప్లానింగ్ సిబ్బందిని పంపి కొలతలు వేయమని ఆదేశించడంతో వ్యాపారి భయపడి ఐదు లక్షల వరకు స్టేషనరీ ఉద్దెర ఇచ్చారు. ఫైలు ముట్టలేదు బిల్లు ఇవ్వలేదు. ఇప్పటికీ ఆ బుక్ స్టాల్ యజమాని కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. స్వరూప రాణి ఇప్పుడు కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే కోవిడ్ సమయంలో సిబ్బందికి భోజనాలు పెట్టాలని సామంతుల మెస్ యజమానిని కోరగా ఓ కౌన్సిలర్ మధ్యవర్తిత్వం వహించడంతో దాదాపు లక్ష రూపాయల వరకు సిబ్బందికి భోజనం పెట్టారు. మేడం స్వరూప రాణి మెస్. బిల్లు చెల్లించకుండా పక్కన పడేసి వెళ్లిపోయారు. ఇది పసిగట్టిన కింది స్థాయి సిబ్బంది ఇదే పద్ధతిని మొదలు పెట్టారు. శానిటేషన్ అధికారి.ఒకరు పారిశుద్ధ్య సిబ్బంది కోసం విజయలక్ష్మి కోకోనట్ షాప్ లో దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల చీపుర్లు ఉద్దెర తీసుకొచ్చారు సంవత్సర కాలం నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారు.. పట్టణంలోని గంగాధర్ అనే చెప్పుల దుకాణం యజమాని వద్ద రూ 80 వేల వరకు చెప్పులు తెచ్చి పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న గజానంద్ స్వీట్ షాప్ లో రూ లక్ష 20 వేలు స్వీటు ఉద్దెర ఖాతాకు చేతులెత్తేశారు. ఇంకా. మున్సిపల్ మిగతా శాఖల ఉద్దేర జాబితాలు రాసుకుంటూ పోతే శాంతాడు అవుతుంది. ఈ బాధిత వ్యాపారులు అదరికీ న్యాయం చేయడానికి బిల్లులు ఇప్పించడానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయన పరివారం ముఖం చాటేస్తున్నట్టు తెలుస్తుంది.. మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గా వ్యాపారస్తుడు ఉండడంతో నమ్మి ఇచ్చామని ఆయన కూడా మమ్మల్ని మోసం చేశాడంటూ బాధితులు వాపోతున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉద్దేర భాగోతం జగిత్యాల పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది..

### సాలరీ రికవరీ చేసి ఇప్పిస్తాము

**బి.రాజాగౌడ్ అడిషనల్ కలెక్టర్ (స్థానికసంస్థలు)**



గత మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి సాలిడేషన్ అధికారి మున్సిపల్ అవసరాల కోసం చేసినా అప్పులు మా దృష్టికి వచ్చాయి. కమిషనర్ స్వరూప రాణి తో పాటు మిగతాది చాలు పిలిచి బాధితులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నాము

# అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు




**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** ముగ్గులు శుభ ఫలాలకు ప్రతీకాని, లక్ష్మీదేవిని ఇంటికి ఆహ్వానిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అల్ఫోర్స్ విద్యార్థుల మాతృమూర్తులకు నిర్వహించిన ముగ్గుల పోటీల నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముగ్గుల భారతీయ సాంప్రదాయ కళారూపాలని చెప్పారు. ముగ్గును కొలముగా కూడా పిలుస్తారని తెలుపుతూ దుష్టశక్తులను నివారించ డానికి, లక్ష్మీదేవిని ఆహ్వానించడానికి, శుభాన్ని చేకూర్చడానికై, ప్రత్యేకంగా దేవతలను స్వాగతించడానికి సంక్రాంతి పండుగ సమయంలో పెద్దపెద్ద సంకిష్టమైన ముగ్గులను వేస్తూ ఉంటారని ఆ ఆనవాయితి నేటికి కొనసాగడం చాలా గొప్ప విషయమని అని తెలిపారు. ముగ్గులు కేవలం అలంకరణే కాదు మన సంస్కృతిలో భాగంఅబశ్రీశ్రీ ప్రాచీన కాలం నుండి వస్తున్నటువంటి ఈ సాంప్రదాయం నేటికీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ ముగ్గుల యొక్క ప్రాముఖ్యత తక్కువ చేయలేరని చెప్పారు. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ముగ్గులను చాలా గొప్పగా కళాత్మకంగా వేయడం జరుగుతుందని తెలుపుతూ విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పట్ల అవగాహన కల్పించడానికి మరియు సాంప్రదాయాలను పరిరక్షించడానికి విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగినదని తెలుపుతూ ఈ పోటీలకు అధిక సంఖ్యలో రావడం చాలా గొప్ప విషయమని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు పండుగల విశిష్టతను తెలియపరచాలని పరిరక్షించాలని కోరారు.ఈ పోటీలకు సుమారు 310 పైగా మహిళలు హాజరై వారి సృజనాత్మకతను చక్కటి ముగ్గుల రూపాలలో ప్రదర్శించారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన మహిళలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వీర్ గాథ అవార్డుకు ఎంపిక



**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించే వీర్ గాథ ప్రాజెక్ట్ 5.0, 2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది విద్యార్థులు ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత విభాగాలలో పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రీయ స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అన్ని రాష్ట్రాల నుంచి 100 మంది విద్యార్థులను “సూపర్ 100” గా ఎంపిక చేయడం జరిగింది. పారమిత హెరిటేజ్ పాఠశాలకి చెందిన 9వ తరగతి విద్యార్థిని కృతి యెన్నం జాతీయ స్థాయిలో వీర్ గాథ 5.0 “సూపర్ 100” విజేతలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపీకృష్ణ తెలిపారు. వీర్ గాథ 5.0 ప్రాజెక్ట్ భారతదేశ యోధులు/శౌర్య అవార్డు విజేతల విజయాల గురించి కవిత, పేరా, వ్యాసం, పెయింటింగ్ వంటి కళ-సమగ్ర కార్యకలాపాలపై నిర్వహించింది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్ కు ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ “సూపర్ 100” విజేతలను సత్కరిస్తారు. విద్యార్థినికి రూ. 10,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం లభిస్తుంది ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు రాము,గ్రేడ్ టీచర్ వినయ్ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

### హుజురాబాద్ ఎం.వి.ఐ కంచే వేణు



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం) :** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వంటి ప్రధాన మార్గాల్లో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నేతృత్వంలో రోడ్లు-భవనాలు అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్ హుజరాబాద్ పట్టణ ఎస్సై రాధా కృష్ణ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించడం జరిగినది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాటాడుతూ.... బ్లాక్ స్పాటు అనేది సుమారు 500 మీటర్ల పొడవున్న జాతీయ రహదారి ప్రాంతం. ఇక్కడ గత మూడు క్యాలెండర్ సంవత్సరాలలో కనీసం 5 ప్రమాదాలు (ప్రాణాలు పోవడం/తీవ్ర గాయాలతో) లేదా 10 మరణాలు సంభవించి ఉంటాయి.తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్)గా గుర్తించిన వ్యక్తిగత వాహనాలతోపాటు, రవాణా వాహనాలను నిత్యం పరిమితికి మించి సరుకు లేదా ఇతర వస్తువులు రవాణా జాగ్రత్తగా ఉండాలి అధిక వేగం, రాంగ్‌రూట్‌లో వాహనాలను నడపడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు.వాహనదారుల జాగ్రత్తే ప్రమాదాల నివారణకు ప్రధాన చర్య అని చెప్తున్నారు. నిర్లక్ష్యం, అతివేగం లాంటి విషయాల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉంటే.. వాళ్లకే కాకుండా ఇతరులకు కూడా మంచిదని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణం ఎస్సై రాధా కిషన్ రోడ్లు-భవనాలు అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్ రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** ఆసిఫ్ నగర్ లోని, వికాస్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరిగాయి.ఇందులో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు ప్రిన్సిపల్ శారద శ్రీనివాస్ అందించారు. తదుపరి భోగి మంటలు,బొమ్మరిల్లు, హరిదాసు వంటి కీర్తనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సాంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం


### బ్లూ బెల్స్ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** స్థానిక హనుమాన్ నగర్ లో గల బ్లూ బెల్స్ హై స్కూల్ లో శనివారం సంక్రాంతి పండుగను విద్యార్థులలో సంస్కృతి,సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాంశాల ప్రాంగణంలో రంగోలీ పోటీలు ఏర్పాటు చేయగా, వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన రంగు, రంగుల ముగ్గులు సంక్రాంతి పండుగ విశిష్టత, గ్రామీణ సంస్కృతి, ప్రకృతి ప్రేమను ప్రతిబింబించాయి. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.విద్యార్థుల సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు రంగోలీ రూపాల్లో స్పష్టంగా కనిపించాయి. ముఖ్య అతిథిగా శ్రీమతి జంగా సునీత మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో కళా నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన,సహకార భావన మరియు సాంస్కృతిక అవగాహననుపెంపొందించడంలో ఎంతో దోహదపడతా యని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పండుగలను సంప్రదాయ పద్ధతిలో ఆనందంగా, సామరస్యంగా జరుపుకోవాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి సహకారంతో ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్ రావు

### ఉత్తర్వులు జారీచేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
### రాజేందర్ రావు నియమకంపై కాంగ్రెస్ నాయకులు హర్షం



**కరీంనగర్, జనవరి 10(నినాదం) :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లాల పునర్వ్యవస్థీకరణలో మిర్యాలగూడ
# జిల్లాగా చేయాలి: జిల్లా సాధన సమితి

**మిర్యాలగూడ జనవరి 10( నినాదం) :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల పునర్వ్యవస్థీకరణలో మిర్యాలగూడకు ప్రాధాన్యత ఇచ్చి మిర్యాలగూడను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ సభ్యులు,సామాజికవేత్త డాక్టర్ రాజు,మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో మిర్యాలగూడ జిల్లా చేయాల్సి ఉన్నప్పటికీ రాజకీయ ప్రాధాన్యం దృష్ట్యా మిర్యాలగూడ జిల్లా రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. జిల్లా ఏర్పాటులో గతంలో జరిగిన తప్పిదాలను సవరించి అన్ని వనరులు,అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరారు.జిల్లా సాధన కోసం గతంలో మిర్యాలగూడ,నాగార్జున సాగర్, హుజూర్ నగర్ నియోజకర్గంలో వివిధ రూపాలలో ఆందోళనలు చేసినట్లు చెప్పారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల నాయకులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం హామి ఇచ్చారని వాటిని నెరవేర్చాలని కోరారు.జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ సూర్యాపేట కార్యవర్గ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూలిపాల ధనుంజయ నాయుడు తెలిపారు. జిల్లా సాధన కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు, రాపోలు పరమేష్, ఖాజా హామీదొద్దిన్, అస్లాం, రంగా శ్రీనివాస్, యాదగిరి, బొంగరాల మట్టయ్య, నానిక్య నాయక్, మక్లా నాయక్, జయరాజు, తిరుపతయ్య, పరికే భరత్,కామరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ జనవరి 10 (నినాదం) :**
ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాద దేవాలయం ప్రతిష్ట జరిగి 1000 సంవత్సరాలు అయిన సందర్బంగా శనివారం దేశ వ్యాప్తంగా అన్ని శివాలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న తరుణంలో నేడు మన బీజేపీ మిర్యాలగూడలో శాఖ ఆధ్వర్యంలో లారీ ఆఫీస్ వద్ద ఉన్న శివాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమలో జిల్లా నాయకులు సజ్జల నాగిరెడ్డి, పురుషోత్తం, సత్యప్రసాద్,చిలుకూరి శ్యామ్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, భాషిపాక శంకర్, కిరణ్, యాదగిరి, వేణు, రవికుమార్లు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై మభ్య పెట్టి మోసగింపు హేయమైన చర్య

**మిర్యాలగూడ జనవరి 10 (నినాదం)** : తెలంగాణ రాష్ట్రంలో బీసీలను రిజర్వేషన్లు కల్పన పేరుతో మభ్యపెట్టి మోసగిస్తున్నారని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం



ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు శనివారం ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తామని ఊదలగొట్టి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కల్పించకుండా మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించినట్టే చేసి అగ్రకుల వ్యక్తుల తోటి కోర్టులో కేసు వేయించి రిజర్వేషన్లు తగ్గించిన సంగతి గుర్తు చేశారు ఇకముందు జరిగే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించకుండా నిర్వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు బీసీ సమాజం ఏకమై రిజర్వేషన్ల పరిణామాలపై ఉమ్మడి నిర్ణయం తీసుకోకపోతే బీసీ మనుగడకే ముప్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరసినవాడ నరసింహ జిల్లా ఉపాధ్యక్షులు పెరికిటి వెంకటాచారి నియోజకవర్గ అధ్యక్షులు సతీష్ కుమార్ యువజన నాయకులు రామరాజు యాదవ్ నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి
### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, జనవరి 10 (నినాదం):**
అనాది కాలము నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క– సారక్క జాతర లో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధి వర్షాలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. పూజారి గౌని సైదమ్మ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని ఘనంగా సన్మానించి, గాజులు ప్రసాదాలు అందజేశారు. గృహ జ్యోతి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు మేలు జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అనంతరం గృహ జ్యోతి లబ్ధిదారులకు రాష్ట్ర విద్యుత్, ఆర్థిక, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాసిన పత్రాన్ని లబ్ధిదారుకు అందజేశారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఆరు హామీలను అమలు చేస్తుందని, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను అందజేస్తుందని,ఇప్పటివరకు రాష్ట్రంలోని 52.83 లక్షల కుటుంబాలకు చెందిన 3600 కోట్ల రూపాయలను విద్యుత్ బిల్లును లబ్ధిదారుల తరఫున ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి వెంకటయ్య – గుర్వమ్మ, మండల నాయకులు వర ప్రసాద్ రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు జడ వెంకటేష్, మదన్, మాజీ ప్రెసిడెంట్ వెంకన్న,సులోచనరావు,వార్డు సభ్యులు సంధ్య, వీరయ్య,వినోద్,కిషోర్, ఏ.శ్రీను సులోచన,పి వెంకన్న, , బి వేలాద్రి,కే కొండలు,బి వెంకన్న,టి ఏసుకొండలు,పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జననివాసాల మధ్య ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయొద్దు

**కోదాడ,జనవరి10(నినాదం):**
జననివాసాల మధ్య ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయొద్దని అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన పదవ వార్డు ప్రజలు సుందరి సుజాతమ్మ, ఇరుగు భారతమ్మ, దుద్దేల నరేష్, మధు మౌనిక లు కోరారు. ఇండ్ల మధ్య ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు పునరాలోచించి సురక్షిత ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.



# నో హెల్మెట్ - నో పెట్రోల్
## హెల్మెట్ ధరించడం ద్వారా వారి ప్రాణాలతో కుటుంబాలను కాపాడిన వారవుతారు
### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవర్



**మిర్యాలగూడ, జనవరి 10(నినాదం):**
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా వారి ప్రాణాలతో పాటు కుటుంబ సభ్యులను కాపాడిన వారు అవుతారని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు నల్గొండ పోలీసు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో హెల్మెట్ – నో పెట్రోల్, రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్,డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు చేతుల మీదుగా పట్టణంలోని దాదాపు 500 మంది ద్విచక్ర వాహనదారులకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు అందరితో కలిసి హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించడం ద్వారా వారి ప్రాణాలతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా కాపాడినవారు అవుతారని అన్నారు. హెల్మెట్లు ధరించడం ద్వారా కాలుష్యం నుంచి కూడా మనని మనం రక్షించుకోవచ్చని అన్నారు. నేటి నుంచి పెట్రోల్ బంక్ లలో హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయకుండా పక్కద్బందిగా కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గంలోనే ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులకు శివరాత్రి లోపల ప్రతి ఒక్కరికి హెల్మెట్లు అందజేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఒకటవ,రెండవ, సిఐలు నాగభూషణరావు, జట్టి సోమనసయ్య, డి ఎన్ వి ప్రసాద్, నియోజకవర్గంలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, సామాజికవేత్త గుడిపాటి నవీన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేస్తే సహించేది లేదు
### రామకృష్ణయ్య ఓ పిట్టలదొర - జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు

**మహదేవపూర్ జనవరి 10, (నినాదం):**
హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో బీసీ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకుడు పోలూరి రామకృష్ణయ్య ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై చేసిన విమర్శలను జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తో కలిసి కాంగ్రెస్ నాయకులు ఖండించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే ముందు అన్ని తెలుసుకొని విమర్శించాలని, మచ్చలేని నాయకుడిగా ఐదుసార్లు శాసనసభ్యుడిగా రెండు సార్లు మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు పై రామకృష్ణయ్య అగౌరవంగా దుర్భాషలలాడటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్డి గాండ్ల కులస్తులు బీసీ సర్టిఫికెట్లు 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్నారని, మరో సర్టిఫికెట్ భూపాలపల్లి జిల్లా రేగొండ తహసిల్దార్ కార్యాలయం ద్వారా వచ్చిందని దాంట్లో శ్రీధర్ బాబు ప్రమేయం ఏముందని ప్రశ్నించారు, పిట్టల దొరల అసత్యపు మాటలు మాట్లాడుతూ విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ నాయకుడు బీసీలకు తగిన గౌరవం కల్పిస్తున్నాడని మంత్రి శ్రీధర్ బాబు సర్టిఫికెట్లు ఇప్పించినట్లు ఏమైనా ఆధారాలు ఉంటే బీసీ కమిషన్, జిల్లా కలెక్టర్, బీసీ మంత్రికి వినతి పత్రం అందజేసి పోరాటం చేయాలి తప్పితే ఎలాంటి సంబంధం లేని మంత్రిపై దుర్భాషలాడితే చూస్తూ ఊరుకోమని, అసలు నీవు ఎప్పుడైనా మంథని నియోజకవర్గాన్ని సందర్శించావా ఇక్కడి పరిస్థితులు ఏమైనా తెలుసా, ఎవరో చెప్తే మాట్లాడితే ఊరుకోబమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకముందు మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రామకృష్ణను గేరావ్ చేస్తామని ఇంటి ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. దుర్భాషలాడటం తమకు కూడా వచ్చని కానీ మా నాయకుడు అలాంటివి నేర్పించలేదని సభ్యత సంస్కారం నేర్పించాడని అన్నారు.



**అసలు నువ్వు ఏ ప్రాంత వాసివి..**
రామకృష్ణయ్య ఏ ప్రాంత వాసివి తెలంగాణ వాసివా రాయలసీమ వాసివా ముందు ప్రజలకు తెలియజేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ అన్నారు. మంత్రిపై విమర్శలు చేస్తే రాయలసీమ ప్రాంతానికి తరలిస్తామని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అలాంటి వ్యక్తిపై ఇక ముందు దుర్భాషలు ఆడితే సహించేది లేదని మర్యాదగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్ ఖాన్, వార్డు మెంబర్లు నయుం, అస్రార్, గడ్డం స్వామి, చంద్రమౌళి, మొహమ్మద్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజు, మాజీ ఎంపీటీసీ సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, వరప్రసాద్, బన్సోడ రామారావు,కడార్ల నాగరాజు, సంతోష్, గట్టయ్య, శంకర్, అశోక్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో గ్రీన్ వుడ్ విద్యార్థులు

**మహదేవపూర్ జనవరి 10,(నినాదం):**
రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 7 8 9 తేదీల్లో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు సంతోషపు నైనీ,వెన్నపురెడ్డి మధుప్రియ రీక్రియేషన్ మాథే మాటికల్ థింకింగ్ అనే ఉప అంశంలో గోల్డెన్ రేషియో అనే ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వీరికి గైడ్ గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు మొగిలి తోపాటు విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బహుమతి పురస్కారం అందుకోవడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. విద్యార్థులు ఇలాంటి పురస్కారాలు జాతీయస్థాయిలో కూడా అందుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## మహిళలకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ
### మూలమర్రి తండా సర్పంచ్ భూక్యా జానకి రాములు నాయక్

**డోర్నకల్/మరిపెడ జనవరి 10(నినాదం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భూక్యా జానకి రాములు నాయక్ అన్నారు. ఆధివారం ఆమె మరిపెడ మండలం మూలమర్రి తండా జీపీ పరిధిలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జానకి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు.ఆడబిడ్డ కు సారె పెట్టి,మహిళలను గౌరవిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామ పంచాయతీ సాగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. 20 గ్రూపుల్లోని 221 సభ్యులకు చీరలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తేజావత్ నెహ్రూ నాయక్, భూక్యా వెంకన్న నాయక్,వంకుడోత్ రవి, భరత్ నాయక్ సీత్యా, భూక్యా వీరన్న, ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు హరి సింగ్, అరుణ, సోమాని, నీలమ్మ, సోమ్లి, సునీత, గ్రామ కార్యదర్శి ప్రణయ్, సిసి చందు, సిఏ పద్మ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి
### నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం

**డోర్నకల్/మరిపెడ జనవరి 10(నినాదం):**
గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు, కొమ్మలు, ముళ్ళపొదలను జేసిబితో తొలగించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టి పిచ్చి మొక్కలు, సైడ్ కాలువలోని మట్టిని తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని తెలిపారు.గ్రామంలో తాగునీటి, వీధిలైట్లు, మురికి కాలువల శుభ్రత తదితర వంటి అంశాలపై మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తొట్టి శ్రీను, పాక భిక్షం, శరత్, నరేష్, వెంకన్న, ఉప సర్పంచ్ వినోద్,కరుణాకర్, యాదగిరి, సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## లో వోల్టేజీ సమస్య పరిష్కరించిన సర్పంచ్



**కోదాడ, జనవరి10 (నినాదం):**
అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో 10వ వార్డులో లో వోల్టేజీ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.లో వోల్టేజీ సమస్యతో ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతుండడంతో వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్ గోపతి లలితమ్మ దృష్టికి తీసుకువెళ్లారు.రాబోయే వేసవికాలం దృష్ట్యా ప్రజల సమస్యలు పరిగణలోకి తీసుకొని సర్పంచ్ ఆదేశాలతో 1వ వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్ పర్యవేక్షణలో అధికారులు అదనంగా 25 కే.వి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ నిర్మించడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ బగ్గు,గ్రామ పంచాయతీ సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

## రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు



**కోదాడ, జనవరి 10(నినాదం):**
కోదాడ పట్టణం నయా నగర్లో రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా ప్రారంభమైనవి! విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు వేసిన రంగు రంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత మాట్లాడుతూ పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరం విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో కళాశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పండగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో హామీని పూర్తిచేసిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్




**మునుగోడు, జనవరి 10 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలబెట్టుకున్నారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు ఈ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీ లో భాగంగా, శనివారం బోరు బండిని పంపించి కళాశాలలో 300 ఫీట్ల మేర బోరును వేయించారు. నీరు సమృద్ధిగా పడటంతో, కళాశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది ఈ ఎల్ వి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవ్, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్ ,నలిమెల నరేష్, కళాశాల అధ్యాపకులు, మొగుదల నరసింహ, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులకు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**కోదాడ,జనవరి 10(నినాదం):**
కోదాడ పట్టణంలోని పెద్ద చెరువు పరివాహక ప్రాంతాల్లోని 372 మందికి గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నోటీసులు జారి చేయడంతో బాధిత కుటుంబాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోర్టు లో కేసులు వేసి మన కుటుంబాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.నోటీస్ లకు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... నోటీసులు అందుకున్న బాధితుల తరఫున కోర్టులో లో కౌంటర్ కేసు వేయడం జరుగుతుంది అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. మళ్లీ రాబోతున్న మున్సిపల్ ఎన్నికల కోసం మనల్ని మోసం చేయడానికి వస్తున్న వ్యక్తులను నమ్మ వద్దన్నారు. మిమ్మల్ని ఎవరు ఇబ్బందులకు గురిచేసిన మాకు కోదాడ ఎమ్మెల్యే ఉన్నారని చెప్పమంటూ వారికి భరోసా ఇచ్చారు.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేత



**సూర్యాపేట జనవరి 10 (నినాదం) :**
కీర్తిశేషులు సంగాని అనంత రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సంగాని వెంచర్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్, ఎన్నారై సంగాని రజనీకాంత్ శనివారం కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం రామిరెడ్డి, పటేల్ నరసింహారెడ్డి, రాజు, రమేష్, శ్రీనివాస్ నాయుడు, వీరన్న, దయాకర్ రెడ్డి, దేగల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 10 (నినాదం):**
బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగానే ఆదివారం మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి బీసీ జేఏసీ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ,ఉద్యమాన్ని వివిధ రూపాల్లో ఉధృతం చేసేందుకు, మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకే ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.మహిళలందరూ పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీల్లో గెలుపొందిన మొదటి పది మంది విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఇతర వివరాల కోసం 8096 827777,6302413255 ఫోన్ నెంబర్స్ లో సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళ కన్వీనర్ మరియు ముగ్గుల పోటీ ఇన్చార్జ్ సిరవేణి స్వప్న, కన్వీనర్లు సలేంద్ర కొమరన్న, కన్న రమేష్, బొల్లం భూమేష్, నార్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య,సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య,అబ్దుల్ మాలిక్ ఏ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 10 (నినాదం):**
గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ–ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని చిన్నారులు గోదాదేవి,ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వేషధారణ, గోదాదేవి–ఆండాళ్ అమ్మల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా చిన్నారులు సంక్రాంతి పాటలకు చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.అలాగే పిల్లలకు భోగిపళ్ళు పోసి, సూర్య భగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ సార్, కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రుల సభకు కట్టుదిట్టమైన బందోబస్త్

**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**






గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మంత్రుల బహి రంగ సభను దృష్టిలో పెట్టుకుని రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సభకు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహా పలువురు నేతలు హాజరుకానున్నారు. సభ శాంతియుతంగా సాగేందుకు భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్.ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలి

### వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్

**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**



రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కల్పించినట్లే పురుషులకు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో మహిళలతో పాటు పురుషులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారని ఆయన గుర్తు చేశారు.మహిళలకు ఏ ప్రతిపాదనపై ఉచిత బస్సు సౌకర్యం కల్పించారో అదే ప్రతిపాదనపై పురుషులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం ఇవ్వాలని సూచించారు. మహిళలకు ఒక విధంగా, పురుషులకు మరో విధంగా చూడటం సమానత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. సమాన హక్కులు, సమాన అవకాశాలనే ప్రాతిపదికన పురుషులకు కూడా ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఎల్.ఓ.సి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**



రామగుండం నగరపాలక 41వ డివిజన్ ఎల్బీ నగర్‌కు చెందిన అంకుస్ మియా ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స తప్పనిసరిగా చేయాల్సి ఉండటంతో సుమారు రూ.4.50 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తెలియజేయగా, 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం ఉదయ్ రాజ్ వెంటనే ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శస్త్రచికిత్స ఖర్చులో సగం మొత్తమైన రూ.2.25 లక్షలను తన ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేశారు. మంజూరైన ఎల్.ఓ.సిను మెంటం ఉదయ్ రాజ్, ముస్తఫా తో కలిసి సలీం కు అందజేశారు.ఈ సందర్భంగా మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి సహాయం అందించడమే తమ ధ్యేయమని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడం తమ బాధ్యత అని తెలిపారు. అంకుస్ మియా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### కృష్ణవేణి పాఠశాలలో ముందస్తుగా

# సంక్రాంతి సంబరాలు





**మంథని టౌన్ జనవరి 10 (నినాదం):**
మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో విద్యార్థుల కేరింతలతో పండగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లిక పోటీలు నిర్వహించారు. రంగురంగుల చుక్కలతో వారు తీర్చిదిద్దిన ముగ్గులతో పాఠశాల ప్రాంగణం రంగుల హరివిల్లుల మారి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. మొదటి బహుమతి ఏం తిరుమల, రెండవ బహుమతి సి.హెచ్ స్వరూప, మూడవ బహుమతి ఏం. కళ్యాణి లకు బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పట్ల సంతోషిని,ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, మెడగోని వెంకటేష్ పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రధానోపాధ్యా యులు జాఫర్ హుస్సేన్ ,నరేష్ మాట్లా డుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని రానున్న తరాలకు తెలి యజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్ర దాయాలపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. కార్యక్రమంలోఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**
అంతర్గాం మండలం గోలివాడలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం పంపిణీ చేశారు. అంతర్గం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు 31 లక్షల 3,596 విలువ చేసే చెక్కులను అందజేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ప్రతి ఆడబిడ్డ కళ్లలో ఆనందం చూడడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అంతర్గాం మండలంలో రూ.2 కోట్లతో, పాలకుర్తి మండలంలో మరో రూ.2 కోట్లతో మహిళా భవన్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్ల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, లబ్ధిదారులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## ఆరు నెలల్లో సుల్తానాబాద్ మున్సిపాలిటీ రూపు రేఖలే మారుస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- 11,13,14,15 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి, భూమి పూజ
- ఇప్పటికే 20 కోట్లతో అభివృద్ధి, 15 కోట్లతో మరిం త అభివృద్ధి
- 8.30 కోట్లతో సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్



**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం):**
మరో ఆరు నెలల్లో సుల్తానాబాద్ మున్సిపాలిటీ రూపు రేఖలే మార్చేస్తా అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభి వృద్ధిలో మరింత వేగం పెంచుతామని అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని 11,13,14,15 వార్డుల్లో శనివారం ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో రూ.20 కోట్లతో ఇప్పటి కే అభివృద్ధి పనులు చేపట్టామని, మరో 15 కోట్ల రూపాయలను సమకూర్చను ఉన్నట్టు తెలిపారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ ని ర్మాణం కోసం రూ. 8.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పూసాల శంభుని కుంట చెరువును కూడా మినీ ట్యాంక్ బండ్గా తీర్చిదిద్దుతామని స్ప ష్టం చేశారు. శంభునికుంట నుండి ఆరేపల్లి వరకు రోడ్డు ఆధునికరించి డివైడర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.పట్టణంలో రూ. ఆరున్నర కోట్లతో అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతి నగర్ వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇం దిరమ్మ ఇండ్లతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమా లను చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కోరారు.అర్హు లైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, గణేష్, బిరుదు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, తొర్రికొండ ప్రభాకర్, హౌసింగ్ ఇం జనీర్లు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా పాలన పేరుతో కూల్చివేతలు...

# భయాందోళనలో ప్రజలు

- కాలుష్యంతో రోజూ ప్రాణనష్టం–చర్యలేవీ లేవు
- ఎన్టీపీసీ బూడిద దందాతో వందల కోట్ల దోపిడి
- 25 కోట్ల ఐటీ టవర్ నిధులు ఏమయ్యాయి..?
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి




**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**
గత రెండేళ్లుగా రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయి, ప్రజా పాలన పేరిట కూల్చివేతలు, దౌర్జన్యాలే కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ లేకుండా, ప్రజాభిప్రాయం తీసుకోకుండా అర్ధరాత్రి బుల్డోజర్లతో ఇండ్లను కూల్చివేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. 46 మైసమ్మ గుడులను కూల్చివేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకుల ఆదేశాలతోనే అక్రమ కూల్చివేతలు చేపడుతున్నారని, ప్రజలకు సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎన్టీపీసీ బూడిద దందాతో వందల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతూ, స్థానికుల ఉపాధిని దోచుకుంటున్నారని మండిపడ్డారు. 2023లో ఐటీ టవర్‌కు మంజూరైన 25 కోట్ల నిధులు ఎక్కడికి పోయాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన కాలుష్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, కాలుష్య నివారణపై ఎమ్మెల్యే చర్యలు శూన్యమని విమర్శించారు. ఎమ్మెల్యే సతీమణికి పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడం ఏంటో అర్థం కావడం లేదని అన్నారు.రామగుండంలో కాంగ్రెస్ కూల్చివేతల పాలనకు చెక్ పెట్టాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను,మాజీ కార్పొరేటర్లు అయిత శివ,అడ్డాల గట్టయ్య, రవి నాయక్,బొబ్బిలి సతీష్,బక్కి కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, , బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మాజీ ఎం పి టీ సి శ్రీనివాస్ మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, అల్లి గణేష్,శ్రీహరి, బోట్ల పోషం, రవి శంకర్, రొడ్డ సంపత్, మోబిన్, రహమాన్, అజార్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, కొండ సురేష్, గోలి ప్రకాష్, కదర్ల శ్రీధర్, పోయిల రవి, అనిల్, అంజయ్య, షరీఫ్,యాదగిరి, చందపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

### ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు భజన



**మంథని టౌన్ జనవరి 10 (నినాదం):**
మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆమ్నాయ వర్ధిని కమిటీ నిర్వాహ కులు ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచాభి షేకం, సుదర్శన హోమం కార్యక్రమం జరిగింది. ధనుర్మాసాన్ని పురస్క రించుకొని డిసెంబర్ 17 నుండి జనవరి 15 వరకు నెల రోజులపాటు భజన కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. సాయంత్రం సహస్ర దీపార్చన కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరసిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తల్లం శ్రీనివాస్, నల్లగొండ శ్రీనివాస్, శ్రీరంభట్ల నరహరి, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం (లచ్చు), అవధానుల శ్రీనివాస్, విష్ణుదాస్, రామడుగు సాయి శ్రీనివాస్, భయ్యాగారి రాజు, గులుకోట శ్రీకాంత్, మహావాది కృష్ణమోహన్, శ్రీరంభట్ల సంతోష్, గొలుగుల శ్రీదేవి, తపిలిస్ట్ రాజేశం, ఆలయ పూజారి తిరువరంగం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద అడుగూ జాడల్లో నడవాలి

*-గాయత్రి కళాశాల విద్యార్థుల ఆరవ రోజు- ఎన్.ఎస్.ఎస్ శీతాకాల శిబిరం*

*- జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండా రవి యాదవ్*

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 10 (నినాదం)**




మండలంలోని రంగాపూర్ గ్రామంలో జరిగిన గాయత్రి డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన.ఆరవ రోజు జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరంలో పాల్గొన్న జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి యాదవ్ మాట్లా డుతూ, ఎన్.ఎస్.ఎస్ శిబిరాల ద్వారా వాలంటీర్లు. యువత చెడు వైపు వెళ్ల కుండా దోహద పడుతాయని అన్నారు. యువత స్వామి వివేకానంద అడుగూ జాడల్లో నడవాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో. గ్రామంలో శనివారం 50మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమ దానం. స్వచ్ భారత్. పెన్షన్లు. ఓటర్. సర్వే అవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఏ సమద్, అధ్యాపకుడు ఖాదర్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గోపా గౌడ సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్*

*సహకారంతో విజేతలకు బహుమతులు అందజేత*




**మంథని టౌన్ జనవరి 10 ( నినాదం):**
గోప గౌడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంథని పట్టణం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి (విజయ క్రాంతి దినపత్రిక జిల్లా స్టాపర్ )కొడారి మల్లేష్ యాదవ్ ఈ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి విజేత మొలుగూరి కోమలకు బహుమతి అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఏగోలకు సంతోష్ గౌడ్ (సూర్య దిశ దినపత్రిక) మంథని లక్ష్మణ్ (ప్రత్యక్ష సాక్షిదిన పత్రిక) పాత్రికేయులు పాల్గొని ద్వితీయ బహుమతి విజేత మాచిడి మంజుల, తృతీయ బహుమతి విజేత పూదరి స్వాతి లకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మంథని గౌడ సంఘం పెద్దలు కొడారి మల్లేష్ యాదవ్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం మంథని గౌడ సంఘం సభ్యులు అందరికీ స్వీట్స్ పంపిణీ చేసి విజేతలకు శుభ అభినందనలు తెలియజేసారు. గోప గౌడ సేవా సంస్థ డివిజన్ కమిటీ సభ్యులు విజేతలకు ప్రశంస పుర స్కార పత్రాలు అందజేసారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలు , మంథని గౌడ సంఘం సభ్యులు మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## భారీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

### సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, జనవరి 10 (నినాదం):**



గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం పరిశీలించారు. ఈ సభకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.సభా వేదిక, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

### వేశాధారనలో చిన్నారులు....

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 10 (నినాదం) :**
పట్టణంలోని క్రిసెంట్ హై స్కూల్ లో శనివారం ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు.చిన్నారులు వేశా దారణలో ఎంతగానో సంబరాలు చేసుకున్నారు.చిన్నారుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి.చిన్నారుల వేశాదారణతో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.



# పుల్లూరు బండ జాతర ఘనంగా నిర్వహించాలి

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దు

**నరసింంహ స్వామి వైభవం చాటేవిధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయండి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సూచన.. జాతర పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**



**సిద్దిపేట జనవరి 10,( నినాదం):** ప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రమైన సిద్దిపేట మండలం పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలో ఈనెల 17నుండి 21వరకు జరిగే జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు. జాతర ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను,గోడపత్రికలను ఆయన హైదరాబాదులో శనివారం ఆవిష్కరించారు. పుల్లూరు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు పుల్లూరు దేవాలయ వంశ పారంపర్య అర్చకులు హరీష్ రావును కలిసి ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలను, గోడపత్రికను ఆవిష్కరించిన తర్వాత హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుల్లూరు బండ జాతరకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.ఈ జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండే గాక మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి స్వయంభూలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని అన్నారు. ఐదు రోజులపాటు ఘనంగా జరిగే ఈ జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, దైవ దర్శనానికి అవసరమైన క్యూ లైన్లు ఏర్పాటు,భక్తులకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే అక్కడే చికిత్స అందే విధంగా ఆరోగ్య శిబిరాన్ని, రక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయన చెప్పారు. సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించాలని రెండు డిపోల DM లకు ఆయన సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆయన సూచించారు. గత పదేళ్ల కాలంలో పుల్లూరు దేవాలయాన్ని సుమారు ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు కూడా చేసి పుల్లూరు బండ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే విధంగా భవిష్యత్తులో పనులు చేపడతామని హరీష్ రావు చెప్పారు ఈ కార్యక్రమంలో పుల్లూరు దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు,చిలుకమర్రి ఫణి కుమార్, రోహిత్ పుల్లూరు గ్రామ సర్పంచ్ లతా వెంకట్ సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాములు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం,కొత్తగొల్ల శ్రీనివాస్, కనకం మల్లేశం, రాజం, వార్డు సభ్యులు యోగేష్ కుమార్, కుంచం నాగరాజు, శ్రీనివాస్ యాదగిరి, శంకర్, వైకుంఠం తదిత రులు పాల్గొన్నారు..

# పేదల పక్షాన నిలిచిన ప్రజా ప్రభుత్వం

**ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు**

- ఏడాదిలో ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతాం...
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 10 (నినాదం):** పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలే నిజమైన బలం అని రాష్ట్ర రెవె న్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.ఏదులాపురం మున్సిపా లిటీలో శనివారం విస్తృతంగా పర్యటించిన మంత్రి, పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హా ల్ పునరుద్ధరణ, బస్ షెల్టర్, జంక్ష న్ అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేస్తూ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని మరోసారి చాటారు.గత పాలకుల పాలనలో మౌలిక వసతులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజల కష్టాలు పట్టించు కోని పరిస్థితికి భిన్నంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి–సంక్షే మాన్ని సమాంతరంగా అమలు చేస్తు న్నామని మంత్రి విమర్శిం చారు.రాబోయే ఏడాది కాలంలో ఏదులాపురం మున్సిపాలి టీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిది ద్దుతామని, మున్నేరు వరదలతో ఇబ్బంది పడిన ప్రజలకు శాశ్వత పరిష్కారం అందిం చేందుకు రిటై నింగ్ వాల్ నిర్మాణం చేపడ తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని, రాజకీ యాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందిస్తా మని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్ల మంజూ రుకు సిద్ధంగా ఉన్నామని తెలిపా రు.పేదల సంక్షేమమే ప్రజా ప్రభు త్వ ఆత్మ అని, ఇచ్చిన ప్రతి హామీ ని అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదా లతో ముందుకు సాగుతామని రాబోయే ఎన్నికలలోప్రజలు అండ గా నిలవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరి నాథబాబు, జిల్లా నాయకులు బండి జగదీష్, అరెంపుల సర్పంచ్ బండి సతీష్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# భోగ భాగ్యాలకు నిలయాలు... భోగిమంటల వేడుకలు

**ఘనంగా శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో భోగి పండుగ వేడుకలు.. స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**





**జవహర్ నగర్ నగర్/ దమ్మాయిగూడ, జనవరి 10 (నినాదం):** భోగ భాగ్యాలకు నిలయాలు భోగిమంట వేడుకలని అంబ రాన్నంటే సంక్రాంతి సంబరాలు పచ్చని పల్లె టూర్లలోని ప్రకృతి పంచిన భోగిపళ్ళతో భోగభాగ్యాలకు నిలయా లుగా భోగి పండుగ వేడుక లు నిలుస్తున్నాయని శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. దమ్మాయిగూడ శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగ వైభోగంగా శనివారం భోగి వేడుకలు జరిగాయి. సంక్రాంతి సంబరాలు విద్యార్థుల ఆటపాటలతో స్కూల్ ఆవరణలో ఈ భోగి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ మధుసూ దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సంబురంగా జరుపుకునే పండుగగా, భోగి పండుగను భోగభాగ్యాలతో పచ్చని పైరు రాశులతో పచ్చని పసరికలతో వడ్లు వరికుప్పల తో జరుపుకునే నూతన సంవత్సర పండుగ అని ఈ పండుగ ఆనంద డోలికలకు నిలయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులను పూలు రేగుపళ్ళతో ముంచెత్తారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో కోలా హాలంగా సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకు న్నారు. ఈ వేడుకలలో స్కూల్ ప్రిన్సిపల్ స్వప్న రెడ్డి ,మహేష్ గౌడ్, స్వర్ణలత, సోఫియా, ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవంలో.... విద్యార్థులు సంసిద్ధులై.

# ఏఐలో ప్రపంచ స్థాయి గుర్తింపు తేవాలి

**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**






**జవహర్ నగర్, జనవరి 10 (నినాదం):** సాంకేతిక విప్లవంలో దేశ ప్రజలు జీవనం సాగిస్తున్నారని విద్యార్థులు నూతన టెక్నాల జీని సృష్టించి పరిపాలన సౌలభ్యం సులువ య్యేలా తయారు చేయాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు బిట్స్ విద్యార్థులు తెలంగాణకు తేవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ లోని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్లో బీజీఎమ్ 2026 సమ్మేళనం చైర్ పర్సన్ సాకూర్ ఆధ్వర్యంలో శనివారం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థుల కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రతి రంగంలో ఆర్టిఫి సియల్ ఇంటలిజెన్స్ కొత్త పుంతలు తొక్కు తోందని ఏఐ తోనే మానవ మనుగడ ప్రయాణమవుతుందని తెలంగాణలో ఐటీ హబ్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధిం చిందని అన్నారు .వ్యవసాయ రంగంలో ఏఐ ఇప్పటికే తోడైందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ రంగం ఇప్పటికే కొత్త పుంతలు తొక్కుతుందని దేశం మొత్తం ఏఐ ఆధారిత వ్యవసాయ రంగం వృద్ధి చెంది భవిష్యత్తులో మరో నూతన హరిత విప్లవం సాధిస్తుందని తెలిపారు. నేడు అనేక రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరిగిందని ప్రపంచం మొత్తం, ఈ రంగంలో ఇప్పటికే నవ పుంతలు తొక్కు తోందని తెలిపారు. త్వరలోనే మీసేవ కేంద్రాలలో అందించే సేవలను ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తున్నామని బిట్స్ పిలాని విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వాములు అయి సాంకేతికతను అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలవా లని పేర్కొన్నారు. బిట్స్ పిలాని విద్యార్థులు ఒక్క చోదక శక్తిగా తయారై ఇక్కడి ఆవిష్క రణల వ్యవస్థను మరింత బలోపితం చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సివిల్ సర్వీస్ లో ఉన్న 90 మంది బిట్స్ పూర్వ విద్యార్థులు, సీఈవోలు, బిట్స్ విద్యార్థులు, ప్రొఫెసర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

NINADAM CINEMA



## ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

**తొలిరోజే 112 కోట్లు వసూళ్లు**

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.

## నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

**విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై**



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకా ర్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తిక రమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవు తున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధాన మిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపి స్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## నారీనారీ నడుమ మురారీ వీడియో సాంగ్ విడుదల

ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయను న్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.

## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

**టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**



'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవు తున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్

తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787